


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 259, పేజీలు - 09

గురువారం, డిసెంబర్ 28, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# అభయహస్తం గ్యారెంటీలకు శ్రీకారం

- సెక్రటేరియట్‌లో దరఖాస్తు ఆవిష్కరణ
- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్న సీఎం
- అర్హులకు గ్యారంటీలు అందిస్తామన్న సీఎం
- రేషన్ కార్డు మెలిక పెట్టిన తెలంగాణ సర్కారు
- కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించిన సీఎం





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీలకు శ్రీకారం చుట్టింది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం చేతుల మీదుగా సెక్రటేరియట్‌లో ప్రజాపాలన దరఖాస్తును ఆవిష్కరించారు. మహాలక్ష్మీ పథకం, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు లాంటి పథకాలకు ఈ ఒక్క దరఖాస్తును నింపితే సరిపోతుంది. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని నిస్సాహాయులకు సహాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పట్టణాల నుంచి తండాల వరకు అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో నేటి నుంచి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు.అయితే ఈ పథకాలను పొందడానికి రేషన్ కార్డు ఉన్న వారే అర్హులని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల తెలిపారు. దరఖాస్తు పత్రాల్లోనూ రేషన్ కార్డు నంబర్‌ను పొందుపర్చాలని సూచించారు. దీంతో రేషన్ కార్డు లేని లక్షలాది మంది అర్హుల్లో ఈ పథకాలను పొందలేమోననే ఆందోళన మొదలైంది. ప్రజాపాలన దరఖాస్తు ఆవిష్కరణ అనంతరం రేవంత్ రెడ్డిని మీడియా ప్రతినిధులు ఇదే విషయమై ప్రశ్నించారు. దీనికి సీఎం బదులిస్తూ రేషన్ కార్డులు లేకుండా పథకాలు ఇవ్వడం కష్టమన్నారు. కానీ కొత్త రేషన్ కార్డులు కూడా ఇస్తామన్నారు. రేషన్ కార్డులు లేనివారు ప్రజాపాలన దరఖాస్తు ఇచ్చినా తీసుకుంటామన్న సీఎం అదనంగా రేషన్ కార్డు తదితరాల కోసం అప్లికేషన్ ఇచ్చినా తీసుకుంటామన్నారు. రేషన్ కార్డు లేదని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇందులో ఎలాంటి కన్ఫ్యూజన్ అవసరం లేదన్నారు.ప్రజలు విజ్ఞాపన పత్రాలు ఇవ్వడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామన్న రేవంత్ ఏ సమస్య ఉందని చెప్పినా విజ్ఞాపన పత్రాలు స్వీకరిస్తామని స్పష్టం చేశారు. అలాగే ప్రజాపాలన దరఖాస్తులను జనవరి ఆరో తేదీ లోపు గ్రామ పంచాయతీల్లో అందించలేకపోతే ఎమ్మార్వో, ఎండీవో కార్యాలయాల్లో తర్వాత కూడా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తామన్నారు. అధికారులే ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తాని అన్నారు. జనవరి 6 తర్వాత కూడా గ్రామ పంచాయితీలు, ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించారు. ఈ సందర్భంగా రైతుబంధు పరిమితిపై సీఎం కీలక ప్రకటన చేశారు. ఎక్కువ భూమి కలిగిన భూ స్వాములకు రైతుబంధు నిధులు ఇవ్వటం సరైంది కాదనే వాదన ఎప్పటి నుంచో ఉంది. ఇదే విషయాన్ని మీడియా ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించగా ఆయన స్పందించారు. ప్రస్తుతానికి రైతుబంధుకు ఎలాంటి పరిమితి లేదని చెప్పారు. వచ్చే అసెంబ్లీ బడ్జెట్

6లో ▶

## రాహుల్ భారత్ న్యాయ్ యాత్ర

### - మణిపూర్ టూ ముంబై



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరో భారీ యాత్రకు సిద్ధమయ్యారు. గతంలో భారత్ జోడో యాత్రను విజయవంతంగా చేపట్టి తన ఇమేజ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ఇమేజ్ కూడా పెంచుకున్న రాహుల్ గాంధీ ఈసారి ఎన్నికల వేళ భారత్ న్యాయ్ యాత్ర చేపట్టబోతున్నారు. ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ నుంచి మొదలుపెట్టి పశ్చిమాన ఉన్న వాణిజ్య రాజధాని ముంబై వరకూ ఈ యాత్ర చేపట్టేందుకు రాహుల్ గాంధీ సిద్ధమవుతున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది.వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశంలోని ఈశాన్య, పశ్చిమ ప్రాంతాలను కలుపుతూ ఈ యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. జనవరి 14న మణిపూర్ లో ప్రారంభమయ్యే ఈ భారత్ న్యాయ్ యాత్ర ముంబై వరకు 6,200 కి.మీల మేరకు సాగబోతోంది. ఈ యాత్రలో రాహుల్ 14 రాష్ట్రాల మీదుగా నడవబోతున్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు మార్చి 20న ఈ యాత్ర ముగియనుంది. ఈ ఏడాది రాహుల్ గాంధీ తన భారత్ జోడో యాత్రతో రెండు దక్షిణాది రాష్ట్రాల్లో (కర్నాటక, తెలంగాణ)లో కాంగ్రెస్ పార్టీకి విజయాలు అందించిన నేపథ్యంలో ఆయనపై అంచనాలు గతంలో కంటే పెరిగాయి. దీంతో ఇప్పుడు భారత్ న్యాయ్ యాత్రలో ఈయన 14 రాష్ట్రాల్లోని 85 జిల్లాలను కవర్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. వీటిలో మణిపూర్, నాగాలాండ్, అస్సాం,

6లో ▶

## అధైర్య పడొద్దు.. భవిష్యత్ మనదే

- అసెంబ్లీ ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమే
- కాంగ్రెస్ మాయమాటలతో అధికారంలోకి వచ్చింది
- పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా ఏందో చూపిద్దాం



**మెదక్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా ఏంటో చూపిద్దామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. మెదక్ పట్టణంలోని వైస్రాయ్ గార్డెన్స్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల్లో కష్టపడి పని చేసారని

6లో ▶

## కాంగ్రెస్ కూటమితో దేశ సమగ్రతకు ముప్పు

### - ప్రజలు తెలుసుకోవాలని కిషన్ రెడ్డి బహిరంగలేఖ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేతృత్వంలోని కూటమితో దేశ సమగ్రతకు ముప్పువాటిల్లుతున్నదని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండి కూటమి' అహంకారాన్ని ఆదిలోనే అడ్డుకోవాలి, సరైన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిస్తూ బహిరంగలేఖ రాశారు. సనాతన ధర్మానికి, హిందుత్వం, హిందీ మాట్లాడే ప్రజలకు కాంగ్రెస్ నేతృత్వంలోని పనికిరాని కూటమి రోజురోజుకూ ప్రమాదంగా మారుతోందనే విషయాన్ని దేశప్రజలు గమనించాలనికోరారు.

**భారత సమైక్యతను దెబ్బతీస్తున్న కాంగ్రెస్ కూటమి**

మొదట్నుంచీ అవకాశం దొరికినపుడల్లా భారతదేశ సమైక్యతను అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి ప్రయత్నిస్తూనే ఉంది. తాజాగా మరోసారి ఈ ప్రయత్నంతో దేశ సమగ్రతపట్ల

6లో ▶

## ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్ అరెస్ట్

- బన్వర్ లాల్ ఇంట్లో అద్దెకు ఉంటోన్న ఐపీఎస్ అధికారి
- 2019లో ఐదేళ్ల అగ్రిమెంట్ పూర్తయినట్టు ఫిర్యాదు
- ఫేక్ డాక్యుమెంట్లను క్రియేట్ చేశారని ఆరోపణలు

6లో ▶



## కొత్త లెక్కలతో బరిలోకి

### - రెండు చోట్ల చంద్రబాబు, పవన్ పోటీ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీలోనే కాదు టీడీపీలోనూ సీట్ల మార్పు కసరత్తు మొదలైంది. టీడీపీకి నవ్ ఆర్ నెవర్ గా మారిన ఈ ఎన్నికల్లో టీడీపీ ముఖ్య నేతలు జనసేనాని పోటీ చేయాల్సిన స్థానాల పైన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక సూచనలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో, చంద్రబాబు - పవన్ కల్యాణ్ రెండు స్థానాల చొప్పున పోటీ చేయనున్నారు. లోకేష్, నందమూరి బాలయ్య పోటీ చేసే స్థానాల్లోనూ మార్పు ఖాయమని తెలుస్తోంది.

**టీడీపీ ముఖ్యుల పోటీ**

వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించాలనేది చంద్రబాబు - పవన్ లక్ష్యం. ఇందులో భాగంగా ఎన్నికల

6లో ▶

## షర్మిలకు కాంగ్రెస్ హైకమాండ్ పిలుపు

### - పార్టీ విలీనానికి సర్వం సిద్ధం.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిలను ఆ పార్టీ హైకమాండ్ ఢిల్లీకి పిలిపించింది. నేడు ఆమె ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉంది. పార్టీ విలీనం, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలపై ఆమెతో కాంగ్రెస్ పెద్దలు చర్చించనున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ బాధ్యతలు ఇవ్వడానికి హస్తం అధిష్టానం

6లో ▶

## జనసేనలోకి వైసీపీ ఎమ్మెల్సీ

- వైసీపీ నుంచి వలసలు మొదలయ్యాయన్న పవన్ కల్యాణ్
- ఇది ఆరంభం మాత్రమే.. త్వరలో మరిన్ని చేరికలు
- రాష్ట్ర భవిష్యత్తులో జనసేనది కీలక భూమిక
- వంశీకృష్ణ యాదవ్ రాష్ట్ర నాయకుడిగా ఎదుగుతారన్న పవన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ, విశాఖపట్నం నాయకుడు చెన్నుబోయిన వంశీకృష్ణ యాదవ్ జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలో జనసేన ప్రధాన కార్యాలయంలో బుధవారం (డిసెంబర్ 27) జరిగిన కార్యక్రమలో పవన్ కళ్యాణ్ సమక్షంలో వంశీకృష్ణ యాదవ్ తన అనుచరులతో కలిసి జనసేన పార్టీలో చేరారు. పవన్ కళ్యాణ్ వారికి జనసేన కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చెన్నుబోయిన వంశీకృష్ణ యాదవ్‌తో తనకున్న అనుబంధాన్ని పవన్ కళ్యాణ్ గుర్తుచేసుకున్నారు. ప్రజారాజ్యం పార్టీలో

6లో ▶

## ఉన్నదేంటో ప్రజలకు చెప్పేద్దాం

### - తెలంగాణ ఇప్పుడే వచ్చిందనుకొని బడ్జెట్ తయారు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సవాళ్లు మనముందున్న లక్ష్యాలు, ఉన్నది ఉన్నట్లు ప్రజలకు చెప్పేద్దామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. అసలైన తెలంగాణ ఇప్పుడే వచ్చిందనుకొని బడ్జెట్ తయారుచేయాలని అధికారులకు సూచించారు. దుబారా చేయకుండా, వృథా ఖర్చులు తగ్గించాలని ఆదేశించారు. వచ్చే ఆర్థిక సంవత్సరపు వార్షిక బడ్జెట్ రాష్ట్ర ఆదాయ వ్యయాల వాస్తవికతను ప్రతిబింబించేలా తయారు చేయాలని అన్నారు. బుధవారం సెక్రెటేరియట్ లో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లను నూటికి నూరు పాళ్లు సద్వినియోగం చేసుకోవాలని, లేనిపోని గొప్పలు, ఆర్భాటాలకు పోకుండా వాస్తవిక బడ్జెట్ ను రూపొందించాలని అన్నారు. అసలైన ప్రజల తెలంగాణ ఇప్పుడే

6లో ▶

# 31,డిసెంబర్ 2023 నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు

**- పలు రోడ్డు మార్గాలు మూసివేత**
**- క్యాబ్లు టాక్సీ ఆటో డ్రైవర్లు కచ్చితంగా యూనిఫామ్ ధరించాలి**
**- బార్ పబ్ క్లబ్ వంటి సంస్థలకు పలు సూచనలు**

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) 31, డిసెంబర్ 2023 నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రజా ప్రయోజనాల కోసం కొన్ని పరిమితులు మార్గదర్శకాలను జారీ చేశారు. నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డుపై రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు విమానాశ్రయం వెళ్లే వాహనాలకు తప్ప ఇతర లైట్ మోటార్ వాహనాలకు అనుమతి లేదు.పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వే రాత్రి రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు విమానాశ్రయం వెళ్లే వాహనాలకు తప్ప ఇతర వాహనాలకు అనుమతి లేదు. కాగా కొన్ని ఫ్లై ఓవర్లు రాత్రి 11 నుండి ఉదయం 5 గంటల వరకు పూర్తిగా మూసివేయబడతాయి, శిల్పా లేఅవుట్ ఫ్లైఓవర్, 2. గచ్చిబౌలి ఫ్లైఓవర్, 3. బయో డైవర్సిటీ ఫ్లైఓవర్లు 1 %డ% 2, 4. షేక్ పేట్ ఫ్లైఓవర్, 5. మైండ్ స్పేస్ ఫ్లైఓవర్, 6. రోడ్ నెం.45 ఫ్లైఓవర్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జ్, 7. సైబర్ టవర్ ఫ్లైఓవర్, 8. ఫోరమ్ మాల్, జేఎన్ టియు ఫ్లై ఓవర్, 9. ఖైత్లాపూర్ ఫ్లై ఓవర్,10. బాబు జగ్జీవన్ రామ్ ఫ్లై ఓవర్ బాలానగర్,ప్రజలు తమ ప్రయాణ ప్రణాళికలను తదనుగుణంగా రూపొందించుకొని ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు. క్యాబ్లు టాక్సీ ఆటో రిక్షా డ్రైవర్లు, కచ్చితంగా యూనిఫామ్ ధరించటం ధరించడంతోపాటు అన్ని డాక్యుమెంట్స్ వెంట ఉంచుకోవాలని అన్నారు. క్యాబ్ డ్రైవర్లు ఎలాంటి పరిస్థితులలోను రైడ్ నిరాకరించకూడదు.ఇది మోటారు వాహనాల చట్టం, 1988లోని సెక్షన్ 178 ప్రకారం ఉల్లంఘన, ఉల్లంఘించిన వారికి రూ. 500/- జరిమానా విధించబడుతుంది. ఎవరైనా ఇలాంటి ఉల్లంఘనకు పాల్పడితే బండి నెంబర్, సమయం, ప్రదేశం మొదలైన వివరాలతో వాట్సాప్ 9490617346 కు ఫిర్యాదు చేయాలన్నారు. ఏదైనా బార్ పబ్ క్లబ్ మొదలైనవి,తమ ప్రాంగణంలో మద్యం సేవించిన కస్టమర్లు అసోసియేట్లను వాహనాలు నడపడానికి అనుమతిస్తే, నేరాన్ని ప్రోత్సహించినందుకు సంబంధిత యాజమాన్యంపై కఠినమైన చర్యలు ఉంటాయన్నారు.సాధారణ ప్రజలు ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంప్, ర్యాష్ డ్రైవింగ్ హెల్మెట్ లేకుండా నడపడం వంటి ప్రమాదకర ఉల్లంఘనలు చేసే వారిని గుర్తించేందుకు ప్రత్యేక కెమెరాలు అమర్చమన్నారు.ఈ కెమెరాల ద్వారా గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సైబరాబాద్ పరిధిలోని అన్ని రహదారులపై రాత్రి 8 గంటల నుండి డ్రంక్ %డ% డ్రైవింగ్పై విస్తృత తనిఖీలు నిర్వహిస్తారు. సరైన పత్రాలు



సమర్పించని పక్షంలో వాహనాలను తాత్కాలికంగా పోలీస్ వారు వారి కస్టడీలోకి తీసుకుంటారు. చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా లేదా మైనర్ డ్రైవింగ్ చేస్తే వాహనాన్ని నిర్బంధంలోకి తీసుకోబడును వాహన యజమాని డ్రైవర్ ఇద్దరూ న్యాయస్థానంలో ప్రాసిక్యూట్ చేయబడతారు.మద్యం తాగి వాహనం నడిపే ప్రతి ఒక్కరిపై మోటార్ వెహికల్స్ యాక్ట్, 1988లోని %బ/ం% 185 డిడి కేసులు బుక్ చేయబడతాయి వారందరినీ నిర్ణీత సమయంలో కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

# సైబర్ క్రైమ్స్ ఎఫ్ఐఆర్‌ల నమోదు పై సైబరాబాద్ సీపీ సూచనలు

**- రూ.50,000/- వరకు పోగొట్టుకుంటే స్థానిక పీఎస్ లో ఫిర్యాదు చేయవచ్చు**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సైబర్ క్రైమ్స్ కేసుల ఎఫ్ఐఆర్‌ల విషయంలో ప్రజలు ఎదుర్కుంటున్న ఇబ్బందులను గమనించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తగు సూచనలు చేశారు. గతంలో సైబర్ క్రైమ్స్ ఆర్థిక నేరాల విషయంలో రూ.1,50,000/- కంటే ఎక్కువ మొత్తంలో డబ్బు పోగొట్టుకున్న సందర్భంలో ప్రజలు సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి దర్యాప్తు చేసేవారు. అలాగే రూ.1,50,000/- కంటే తక్కువ మొత్తంలో డబ్బు పోగొట్టుకున్న సందర్భంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ప్రజలు ఫిర్యాదు చేసేవారు.ఇటీవల కాలం లో సైబర్ క్రైమ్స్ నేరాలు ఎక్కువ అవుతుండడం, ప్రజలు ఇబ్బందిపడడం త్వరితగతిన సైబర్ క్రైమ్స్ ఆర్థిక నేరాల కేసుల దర్యాప్తు కోసం సైబరాబాద్ సీపీ కొన్ని సూచనలు చేశారు.ప్రజలు ఏదైనా సైబర్ క్రైమ్స్, ఆన్లైన్లో రూ. 50,000/- వరకు పోగొట్టుకుంటే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. అట్టి కేసులను ఇన్ స్పెక్టర్ / డిఐ ర్యాంక్ అధికారులు దర్యాప్తు చేస్తారన్నారు.ప్రజలు ఏదైనా సైబర్ క్రైమ్, ఆన్లైన్లో రూ. 50,000/- కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులు పోగొట్టుకుంటే సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. అ కేసులను సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఇన్ స్పెక్టర్ ర్యాంక్ అధికారి దర్యాప్తు చేస్తారన్నారు.సైబర్ క్రైమ్స్ నేరాలకు సంబంధించిన ఇతర ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్ లో నమోదు చేయాలని ప్రజలకు సీపీ అవినాష్ మహంతి సూచించారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సిఅర్ ఫౌండేషన్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా మాదాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి కాలనీకి ప్రథమ, ద్వితీయ, తృతీయ, 5 కన్సొలేషన్ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామని కొమిరిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ కొమిరిశెట్టి సాయిబాబా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు.

ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని పారిశుధ్యాన్ని, విజ్ఞానాన్ని మేళవించే సనాతన సాంప్రదాయమే ఇంటి ముందు ముగ్గులు వేయడం అని అన్నారు.ఈ ముగ్గులు అనేక రకాలు ప్రతిరోజు ఇంటి పరిసరాలను పరిశుభ్ర పరిచి, గోమయంతో కళ్ళాపి చల్లి, బియ్యపు పిండితో రకరకాల రంగవల్లులను కళాత్మకంగా మహిళలు తీర్చిదిద్దుతారు. ముఖ్యంగా ధనుర్మాసంలో. ఈ బియ్యపు పిండి తినేందుకు చీమలుచేరి క్రిమి కీటకాలను లోపలికి రాకుండా కాపాడతాయి. అలాగే గోమయం వాసన వలన కూడా విషపూరితమైన కీటకాలు ఇంటి పరిసరాలలోకి రావు. దీని వలన పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా మానవులు ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం కలుగుతుంది. దీనితోపాటు చూడటానికి ఇంటి ముందు అందంగా కన్పిస్తాయి ముగ్గులు.ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలకు జరిగే వ్యాయామం వలన అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నివేదికలు తెలుపుతున్నాయి అన్నారు. పట్టణీకరణ నేపథ్యంలో అపార్ట్ మెంట్ కల్చర్ బాగా పెరిగిన తరువాత మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతున్న ప్రస్తుత తరుణంలో మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరానికి అందించడానికి మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నాం అని తెలిపారు.

ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కల్పన, సరోజ, సరస్వతి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్ మల్లేష్, విష్ణు ప్రసాద్, జనార్ధన్ స్థానిక మహిళా నాయకురాలు వాణి సాంబశివరావు, రొటేరియన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# దాడి చేసినవారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**డి.ఎస్.పి గ్రామని సందర్శించి, గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలి.**
**సంఘ నాయకుల డిమాండ్.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) దళితులపై ఉదేశ పూర్వకంగా దాడి చేసి ఘయపరిచిన దుండగులను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వివిధ దళిత సంఘాల నాయకులు ఎస్సై శివకుమార్ కి పిటిషన్ అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు సంజివులు, కదారి నాగరాజు, భిక్షపతి, నరేష్, రాంచందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ మండలం అచ్చంపేట గ్రామంలో గత 4 రోజులుగా గ్రామంలో పోచమ్మ జాతర జరుగుతున్న క్రమంలో నిన్న మంగళవారం గ్రామంలోని దళితులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద డీజే సౌండ్స్ తో ఆడుతుండగా కొంత మంది ముదిరాజు కులనకి చెందినవారు మాదిగ లంజాకొడుకు అంటూ దళితులపై దాడి చేయడం సిగుచేటని అన్నారు. స్వాతంత్ర భారత దేశంలో కూడా గుడి ఏక్కుండ పండుగలలో పాల్గొనకుండా వివక్షత చూపుతూ దాడి చేయడాన్ని అందరూ ఖండించాలని గుర్తుచేశారు. గ్రామాని వెంటనే డీస్పీ సందర్శించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, ఆంజనేయులు, ప్రభాకర్, శ్రీకాంత్, నర్సింలు, మధు, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నా కాంగ్రెస్ ప్రభుత్వం

**నేటి నుండి గ్రామ గ్రామాల్లో 6 గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరణ**
**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ మండలంలో మీడియా సమావేశం ఏర్పాటు చెసిన మెదక్ జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు గౌడ్ ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు లబ్దిదారులను ఎంపిక చేసేందుకు.. సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టింది.ఇందులో భాగంగా 10రోజుల పాటు గ్రామ సభలు ఏర్పాటు చేసి.. ప్రజల నుంచి నేరుగా అధికారులు దరఖాస్తులు తీసుకోనున్నారు. అభయహస్తం ప్రజా పాలన దరఖాస్తు పేరుతో అప్లికేషన్ ఫారం రూపొందించింది ప్రభుత్వం. అన్ని పథకాలకూ ఒకే అప్లికేషన్ ను సిద్ధం చేసింది. కుటుంబ యజమాని పేరు, పుట్టిన తేదీ, ఆధార్ కార్డు నెంబర్, రేషన్ కార్డు నెంబర్, మొబైల్ నెంబర్, వృత్తి, ఇలా కుటుంబ సభ్యుల వివరాలను నింపాలి. మహాలక్ష్మి పథకం కింద ఆర్థిక సాయం పొందేందుకు అందుకు సంబంధించిన గడిలో టిక్ మార్కు పెట్టాలి. రూ.500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందాలనుకునే వాళ్లు గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఏజన్సీ పేరు, ఏడాదికి వినియోగిస్తున్న సిలిండర్ల సంఖ్య నమోదు చేయాలి.ఇక రైతు భరోసా కోసం లబ్ది పొందే వ్యక్తి..రైతా, కౌలు రైతా టిక్ చేసి..పట్టాదారు పాసు పుస్తకం నెంబర్, సాగు చేస్తున్న భూమి ఏకరాలను పేర్కొనాలి. ఒకవేళ రైతు కూలీ అయితే.. ఉపాధి హామీ కార్డు నెంబర్ నమోదు చేయాలి.ఇక ఇందిరమ్మ ఇళ్లు పొందాలనుకునే వాళ్లు..ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం కావాలనుకుంటున్నారా లేదా అన్నది టిక్ చేయాలి. ఇక గృహ జ్యోతి పథకం కోసం.. నెలలో ఎంత విద్యుత్ వినియోగిస్తారన్నది యూనిట్లలో నమోదు చేయాలి. దీంతో పాటు విద్యుత్ మీటర్ కనెక్షన్ సంఖ్యను కూడా నమోదు చేయాలి.ఇక చేయూతపథకంపొందాలనుకునేవారు..

దివ్యాంగులైతే అందుకు సంబంధించిన బాక్సులో టిక్ పెట్టాలి. లేదా.. వాళ్లు వృద్ధులా, వితంతువుల, బీడీ కార్మికులా, చేనేత కార్మికులా అన్నది వాళ్లకు సంబంధించిన బాక్సులో టిక్ పెట్టాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులకు ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు, వైట్ రేషన్ కార్డు జిరాక్స్‌ను కూడా జతచేయాలి. ఇలా నింపిన దరఖాస్తును గ్రామసభలో అధికారికి అందించి..వాళ్లు అడిగిన వివరాలు చెప్తే.. వాళ్లు చెక్ చేసి దరఖాస్తు దారు ఏఏ పథకానికి అర్హులన్నది నిర్ణయిస్తారు. అలా.. దరఖాస్తు చివర్లో ఉన్న రశీదులో నమోదు చేసి.. సంతకం చేసి, ప్రభుత్వ ముద్ర వేసి ఇస్తారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా రుస్తుంపెట్ ఎంపీటీసీ అశోక్,నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్ మెదక్ జిల్లా యుత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్, మదుర్ సర్పంచ్ శివ కుమార, ఇరుస్కన్, హైమత్, అన్వర్, నవాజ్ హాజి,నాయకులు కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.



# యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి సన్నిధిలో అధ్యయనోత్సవాలు

యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) ఈనెల 23వ తేదీన ప్రారంభమైన అధ్యయనోత్సవాలు ఈ నెల 28వ తేదీ వరకు జరగనున్నాయి.ఆరు రోజుల పాటు ఉదయం సాయంత్రం వివిధ అలంకార సేవలో భక్తులకు దర్శనమిచ్చే నరసింహుడు నేడు 5 రోజు అధ్యయనోత్సవాల్లో భాగంగా వటపత్రశాయి అలంకరణలో ఆలయ తీరు మాడ వీధుల్లో సేవపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.స్వామి వారిని వటపత్రశాయి అలంకారంలో సేవపై వివిధ రకాల పుష్పాలతో తీర్చిదిద్దారు. ఆలయ అర్చకులు మేళతాళాలు, మంగళ వాయిద్యాల హెూరు నడుమ, వేదపండితుల వేదపారాయణాలు దివ్య ప్రబంధ పారాయణల మధ్య ప్రత్యేక పూజలతో స్వామివారి ఐదవరోజు ఉదయం





అధ్యయనోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి.అనంతరం వటపత్రశాయి అవతార విశిష్టతను తెలిపారు. ఆలయ అర్చకులు అధ్యయణోత్సవాలు జరిగే ఆరోరోజులు మొక్కు కల్యాణంశాశ్వత కల్యాణం,సుదర్శన నరసింహ హెూమం సేవలు రద్దు చేశారు ఆలయ అధికారులు.

# యాదగిరిగుట్టలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి సన్మానం

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆలేరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా గెలిచి ప్రభుత్వ విప్ గా నియమైన సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో అభినంద సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా అధ్యక్షుడు గోదాశ్రీరములు బీర్ల ఐలయ్య ని సన్మానించారు.ఈ సంధర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.నేడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కోసం మీ పొత్తు తో,మీరు అందిచిన సహకారం గత ప్రభుత్వన్నీ దించేందుకు.ప్రజా ప్రభుత్వన్నీ ప్రజాపాలనను నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ చేతికి కొడవలి అందించిన కమ్యూనిస్టు సోదరులకు హృదయకపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నేడు ఆలేరు లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం నాతో కలసి అహర్నిశలు కష్టపడిన కామ్రేడ్ సోదర సోదరిమనులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సాయుధపోరాటం లో భూమి కోసం భుక్తి కోసం ధోరలనుండి ప్రజలకు విముక్తి కోసం కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా తెలంగాణ గడ్డకు స్వాతంత్రం వచ్చిందని మల్ల ఇదే కమ్యూనిస్టులతో కాంగ్రెస్ పార్టీ చేయి కలిపి ఈ దొంగ ధోరలను అధికారంలో నుండి దించి ప్రజాపాలన కొసం ప్రజాప్రభుత్వాన్ని సాధించిమని, కమ్యూనిస్టులు కాంగ్రెస్ ఇదే ఐక్యతతో కలిసిమెలిసి పోరాడి దేశం లో కూడా బిజెపి ని దించాల్సి ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.మన మిత్రపక్షంలో భాగంగా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సహకారం కమ్యూనిస్థులకు ఉంటుందని హామీ ఇస్తున్నాం మీకు అన్ని విధాలుగా సహకరిస్తామని,మీరు ఏ సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండ పరిష్కరిస్తామని తెలిపారు. యాదగిరిగుట్ట అభివృద్ధి కి కృషి చేసి



పలుగు పార బట్టి అనాలోచిత బ్రిడ్జి తొలగిస్తామని తెలిపారు.ఆటో కార్మికుల సమస్యను కూడా కొద్దిరోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు.

## వాహనదారులకు అద్భుతమైన అవకాశం



వెంకటాపురం(ప్రశ్న న్యూస్ )వాహనదారులు ఇది అద్భుతమైన అవకాశం సద్వినియోగం చేసుకోండి సీఐ బండారి కుమార్వెంకటాపురం.రాష్ట్ర ప్రభుత్వం వాహనదారులకు ఓ అద్భుతమైన అవకాశం ఇచ్చిందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ వాహనాలపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కింద విధించిన చలాన్ల చెల్లింపులలో భారీ రాయితీ ప్రకటించిందని మీ వాహనాలపై పెండింగ్ లో ఉన్న చలాన్లను చెల్లింపునకు జనవరి 10 వరకు సమయం ప్రకటించిందని వాహనదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓ ప్రకటనలో వెంకటాపురం సిఐ బండారి కుమార్ సూచించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన గొంగిడి సునిత మహేందర్ రెడ్డి గారు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)ఆలేరు మున్సిపల్ 2వ వార్డుకు చెందిన సాయిగూడెం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు ఆలేటి ఉపేందర్ మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పరామర్శించారు.మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, గ్యాదపాక నాగరాజు, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ యాదవ్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, దాసి సంతోష్, భరత్ తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమం అవగాహన సదస్సు



దర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల కేంద్రంలో ఎండీవో కార్యాలయంలో ఆరు గ్యారెంటీల పథకాన్ని ఎలా అమలు చేయాలి అన్న దానిమీద సర్పంచులకు కార్యదర్శులకు ఎంపిటిసి లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి. ఆమె మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రేపటి నుండి జనవరి ఆరో తారీకు వరకు పెన్షన్లు, ఇండ్ల నిర్మాణం, ఆరు గ్యారెంటీల పథకాలు అమలు కోసం దరఖాస్తు చేసుకోవడానికి కౌంటర్లు పెట్టి దరఖాస్తులు అధికారులు స్వీకరించనున్నారు. ఎవరు కూడా ఆందోళన పడకుండా కావలసిన పథకాని కొరకు దరఖాస్తు చేయాలి. దరఖాస్తు చేసుకున్న తర్వాత అర్హులైన లబ్ధిదారులకు కచ్చితంగా సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల సారిక హనుమంత్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్,ప్రత్యేక అధికారి, ఎంపీవో రాజేష్,యస్ ఐ.వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర చలనచిత్ర సెన్సార్ బోర్డు సలహా సభ్యుడిగా ప్రముఖ మెజీషియన్ అంతర్జాతీయ అవార్డు గ్రహీత సామల వేణు



ఉప్పల్ (ప్రజా ప్రశ్న ప్రతినిధి) అంతర్జాతీయ అవార్డు గ్రహీత ప్రముఖ మెజీషియన్ సామల వేణుకు అరుదైన గౌరవాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించింది. కేంద్ర చలనచిత్ర సెన్సార్ బోర్డులో సలహా ప్యానల్ సభ్యునిగా నియమించింది. ఈ మేరకు కేంద్ర ప్రసార సమాచార శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నియామకం రెండేళ్లపాటు అమలులో ఉంటుందని అధికారులు జారీ చేసిన పత్రంలో పేర్కొన్నారు. అంతర్జాతీయ ఇంద్రజాలికుడైన సామల వేణు భారతదేశంతో పాటు, విదేశాలలో మన సంస్కృతిని బలోపేతం చేయడానికి చేసిన కృషిని దృష్టిలో పెట్టుకొని,కేంద్ర ప్రభుత్వం కేంద్ర చలనచిత్ర సెన్సార్ బోర్డులో సలహా ప్యానల్ సభ్యునిగా నియమించింది. గతంలో బాలల చలనచిత్రోత్సవాల్లో సామల వేణు రెండుసార్లు జ్యూరీ మెంబర్ గా ఉన్నారు. ఆయన గత 42 సంవత్సరాలుగా 34 దేశాలలో కంటే, మరిన్ని ఎక్కువ దేశాలలో 7 వేల కంటే ఎక్కువ మ్యాజిక్ షోలను ప్రదర్శించి ప్రపంచ దేశాలలో సబీకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర చలనచిత్ర సెన్సార్ బోర్డ్ సలహా ప్యానల్ సభ్యుడిగా నియమించబడ్డ, అంతర్జాతీయ అవార్డు గ్రహీత ప్రముఖ మెజీషియన్ సామల వేణు మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం తనకు సెన్సార్ బోర్డులో సలహా సభ్యుడిగా నియమించినందులకు కేంద్ర సమాచార శాఖ మంత్రి కి, సంబంధిత శాఖ అధికారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ ప్రముఖ మెజీషియన్ అవార్డు గ్రహీత సామల వేణు మాట్లాడుతూ తనపై ఏ నమ్మకంతోనైతే సెన్సార్ బోర్డు మెంబర్గా అవకాశం కల్పించారో,ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చలనచిత్ర పరిశ్రమకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని ఈ సందర్భంగా సామల వేణు పేర్కొన్నారు.



CENTRAL BOARD OF FILM CERTIFICATION

Regional Office

Shri Samala Venu garu

Congratulations on your appointment as Advisory Panel Member of the Central Board of Film Certification, Hyderabad Region by the Ministry of Information & Broadcasting vide notification ... dated 11.12.2023, for a period of two years or until further orders, whichever is earlier.

Please find enclosed a blank Bio-Data form, which may be returned within one week's time duly filled in along with two passport size photographs, photocopies of your Educational Qualifications, Aadhar Card & PAN Card, one cancelled Bank Cheque Leaf and also conveying your willingness for the said appointment.

With regards,

Yours sincerely,

Regional officer

# జిహెచ్ఎంసిలో విజిలెన్స్ ఉండిదండగేనా.?

## ఎం ఆర్ శ్రీనివాసరావు

- జిహెచ్ఎంసి లో విజిలెన్స్ ఉందా.? ఉంటే అవినీతి అధికారులపై చర్యలేవి.?
- అవినీతిలో కూరుకుపోయిన జిహెచ్ఎంసి అధికారులు సిబ్బంది
- జీహెచ్ఎంసీ, జలమండలి విద్యుత్ శాఖలలో భారీగా పెరిగిన అవినీతి అక్రమాలు
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న విజిలెన్స్ అధికారులు, సిబ్బంది
- జీహెచ్ఎంసీలోని విజిలెన్స్ అధికారులపై అవినీతి ఆరోపణలు ఫిర్యాదులు తీసుకోరు, అవినీత అక్రమాలపై అసలే స్పందించరు
- ట్విట్టర్ లో ఫిర్యాదు చేసిన అస్సలు స్పందించని జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం



హైదరాబాద్(ప్రశ్న న్యూస్ ) ప్రభుత్వ అధికారుల అవినీతి, అక్రమాలపై నిఘా పెట్టి ప్రభుత్వఆస్తులు కాపాడాల్సిన విజిలెన్స్ వ్యవస్థ అవినీతిని ప్రోత్సహిస్తూఅవినీతిలో ముందుందని టిపిసిసి కార్యదర్శి ఎం ఆర్ శ్రీనివాసరావు ఆరోపించారు. జీహెచ్ఎంసీ లోవిజిలెన్స్ అధికారులకుకాసులు కురిపించే అక్రమ నిర్మాణాలు కోకోనలుగా ఉన్నాయనిజిహెచ్ఎంసి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అవినీతిలో ముందుఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవినీతిలో ఘనతవహించిన జీహెచ్ఎంసీలో ఇలాంటి అక్రమాలు, అవినీతికార్యకలాపాలు ఎంతో కాలంగా జరుగుతున్నాయని ఎం ఆర్ ఆరోపించారు.అడపాదడపా బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు తగిన విచారణజరిపితే ఒకటో, అరో వెలుగు చూస్తున్నాయి. అయినప్పటికీసంబంధిత అధికారులపై చర్యలు లేకపోవడంతో పాటు వారితోలో లోపల సెటిల్మెంట్లు చేసుకుంటున్నారని టౌన్ ప్లానింగ్అధికారులకు నోటీసులు కూడా జారీ చేయకుండా విజిలెన్స్అధికారులు సెటిల్మెంట్లకే ప్రాధాన్యత ఇవ్వడంతో టౌన్ ప్లానింగ్అధికారులు నిర్లక్ష్యాన్ని వీడటం లేదు. కిందిస్థాయిలోనిఔట్సోర్సింగ్ సిబ్బంది న్యాక్ ఇంజనీర్లు, చైన్ మెన్ లుఅక్రమాల కారణంగా ప్రభుత్వానికి రావలసిన కోట్లరూపాయలు చేతులు మారుతున్నాయి. విచారణలో నిజాలువెలుగు చూసినప్పుడు ఔట్సోర్సింగ్ ఉద్యోగులనుతొలగిస్తున్నారు. కొంతకాలం గడిచాక తిరిగి వారు మళ్లీ ఏదోఒక సర్కిల్లో విధుల్లో చేరుతూ అక్రమాల పరంపరనుకొనసాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా మూడు పువ్వులు ఆరు కాయలుగా విజిలెన్స్ అధికారుల వసూల్ దందా సాగుతుందని ఎం ఆర్ శ్రీనివాసరావు ఆరోపించారు.విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ లో విజిలెన్స్ అధికారులు, వారి పనితీరుపై తీవ్ర స్థాయిలోవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసు శాఖ నుండి వచ్చే అధికారులకు విజిలెన్స్ వ్యవస్థలో లాభసాటిబాగా ఉంటుందని విధులు నిర్వర్తిస్తున్నారు. వీటిపనిచేసేందుకు చాలా పోటీ, డిమాండ్ ఉండటంతో అదనపుఎస్పీలు, డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, కానిస్టేబుళ్లుడిప్యూ టేషన్పై బదిలీ చేయించుకొని మరీ వెళుంటారు.జిహెచ్ఎంసి విజిలెన్స్ విద్యుత్ శాఖ, జలమండలి విభాగంలోనూ విజిలెన్స్ వింగ్ ఉంది. ఈ విభాగానికి డిప్యుటేషన్పై వెళ్లడంఅంత సులభం కాదు. కొందరికే ఈ అవకాశం వస్తుంది.పోలీస్ ఉద్యోగం వదిలి విజిలెన్స్ అధికారులు, సిబ్బందివెళ్లడంపై ఎప్పటినుంచో చర్చ జరుగుతోంది.

### ప్రక్షాళన జరిగేనా.?



### బాధ్యతారాహిత్యంలో జిహెచ్ఎంసి విజిలెన్స్ అధికారులు..

జిహెచ్ఎంసి విజిలెన్స్ అధికారులు బాధ్యతారాహిత్యం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో అనేక చోట్ల అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. చాలామంది ట్విట్టర్ లో జిహెచ్ఎంసి కమిషనర్ కు విజిలెన్స్ కు ట్వీట్ చేసిన అసలు స్పందించడం లేదని అధికారులు జీతాలు, లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

దానితో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, టాక్స్, యు సి డి, హార్టికల్చర్, స్పోర్ట్స్ ఇలా అన్ని విభాగంలో అవినీతి భారీ స్థాయికి పెరిగిందని విజిలెన్స్ విభాగం ఉండి కూడా అవినీతిని అక్రమాలను కట్టడంలో పూర్తిగా విఫలమైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో విజిలెన్స్ విభాగం పూర్తిగా భ్రష్టు పట్టిపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. అవినీతి అధికారులపై ఉక్కు పాదం మోపవలసిన విజిలెన్స్ అధికారులు సైతం అవినీతికి పాల్పడి విజిలెన్స్ విభాగాన్ని భ్రష్టు పట్టించారన్న విమర్శలు లేకపోలేదు. ఇప్పుడు ప్రజా పాలన పేరుతో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతి అక్రమాలకు నిలయంగా మారిన జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగాన్ని ప్రక్షాళన చేయాలని గత పది సంవత్సరాలుగా జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగంలో విధులు నిర్వహించిన అధికారుల, సిబ్బంది పై ఏసీబీ విచారణ చేపించాలని ఎందుకంటే భారీగా అవినీతి ఆక్రమాలకు పాల్పడి కోట్ల రూపాయల అక్రమ సొమ్ము వెనకేసుకున్నారని టిపిసిసి కార్యదర్శి ఎం ఆర్ శ్రీనివాసరావు ఆరోపించారు.

# యాదగిరిగుట్ట మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

## మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ప్రజాపాలన' కార్యక్రమంపై ఆఫీసర్లతో ఎమ్మెల్యే రివ్యూ

యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం ఉదయం పలు వార్డుల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు.ముందుగా బిసి కాలనీలోని సబ్ స్టేషన్ సందర్శించారు.అక్కడి ఏఈ తో ఫోన్లో మాట్లాడి పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అదే విధంగా పలు ప్రాంతాల్లో పెద్ద మోరి వల్ల ప్రజలకు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కి ఆదేశాలు ఇచ్చారు.బీసీ కాలనీ లో ఉన్న పార్క్ ని పరిశీలించారు అక్కడ పలు పనులు నాణ్యతగా లేవని గమనించి,ఆ పనులను నాణ్యతగా చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా విద్యుత్ లూస్ వైర్లు,ట్రాన్స్ఫార్మర్స్ మరమ్మతులు, ప్రజల కోరిక మేరకు పెద్దమోరి క్లిన్ చేయాలని,ప్రజలందరు ప్రజల పాలన గ్రామ సభల్లో పాల్గొనాని తెలిపారు.అర్హులైన వారందరు ఆరు గ్యారెంటీ లకు అర్జిపెట్టుకోవలని ఎమ్మెల్యే తెలిపారు.

### ప్రజాపాలన కార్యక్రమంపై ఆఫీసర్లతో విప్ బీర్ల ఐలయ్య రివ్యూ..





ప్రజాపాలన గ్రామసభ పై అవగాహన కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ అవగాహన కార్యక్రమంలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు,స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ 'ప్రజాపాలన' కార్యక్రమం ద్వారా ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు.'ప్రజాపాలన' ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించి ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు నుండి దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు.ప్రజాప్రతినిధులు ఆఫీసర్లు సమన్వయంతో పనిచేసి 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని ఆదేశించారు.

ప్రజాప్రశ్న



# అభయహస్తం గ్యారెంటీలకు శ్రీకారం

సమావేశాల్లో చర్చించి ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. అన్ని పార్టీలతో చర్చించిన తర్వాత నిర్ణయాన్ని ప్రకటిస్తామని రేవంత్ అన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని అర్హులందరికీ త్వరలోనే కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. ఉద్యోగాల భర్తీపైనా రేవంత్ కీలక కామెంట్స్ చేశారు. ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ లేకుండా పరీక్షల ప్రక్రియ జరగదని టీఎస్‌పీఎస్సీ సభ్యులు ఇప్పటికే రాజీనామాలు సమర్పించారని గుర్తు చేశారు. గవర్నర్ నిర్ణయం తీసుకున్నాక కొత్త బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యులను నియమిస్తామని అనంతరం ఉద్యోగ నియామకాల పోటీ పరీక్షలు చేపట్టనున్నట్లు చెప్పారు. గ్రూప్–2 పరీక్షలపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రేవంత్ వెల్లడించారు. మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా ఆటో డ్రైవర్లకు నష్టం జరుగుతుందనే విషయాన్ని ముందే గుర్తించి వారికి ఆర్థిక సాయం అందిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించినట్లు రేవంత్ వెల్లడించారు.

# రాహుల్ భారత్ న్యాయ్ యాత్ర

మేఘాలయ, పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర ఉన్నాయి. మరోవైపు గతంలో చేసిన భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ పూర్తిగా నడక సాగించారు. ఈసారి భారత్ న్యాయ్ యాత్రలో సమయాభావం కారణంగా నడకతో పాటు బస్సుల్లోనూ ప్రయాణించనున్నారు. ఈ యాత్రలో సాధ్యమైనంత ఎక్కువ మంది ప్రజల్ని కలుసుకుని వెళ్లాలనేది తమ ఆలోచన అని కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. గతేడాది సెప్టెంబర్‌లో కన్యాకుమారి నుండి రాహుల్ భారత్ జోడో యాత్రను ప్రారంభించి ఐదు నెలల పాటు వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు ప్రతిపక్ష నేతలతో కలిసి శ్రీనగర్ వరకూ నడిచారు. దీంతో కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ నేతలు ఈ యాత్రను ఎక్కువగా ఫోకస్ చేసి విజయాలు అందుకున్నారు.

# అధైర్య పడొద్దు.. భవిష్యత్ మనదే

వారికి కృతజ్ఞతలు చెప్పాలనే సమావేశం ఏర్పాటుచేశామన్నారు. మెదక్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి ఓటమి చెందడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. చాలా తక్కువ మెజార్టీతోనే మెదక్ అసెంబ్లీ స్థానంలో ఓడిపోయామని చెప్పారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఆరు స్థానాలు గెలిచామని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తాను స్వయంగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తానని హరీష్ హామీ ఇచ్చారు. "మీరంతా నా కుటుంబ సభ్యులే మీకు ఏ ఆపద వచ్చినా నేనుంటా బీఆర్ఎస్ 20 గంటల కరెంట్ ఇచ్చిందని అసెంబ్లీలో కాంగ్రెస్ వాళ్లు చెప్పారు. రూ 50 వేల కోట్లు విద్యుత్ శాఖకు ఖర్చు చేసి రైతులకు కరెంట్ ఇచ్చాం. ఏఎంఆర్ కెనాల్, ఎఫ్ఎన్ కెనాల్‌లో తుమ్మ చెట్లు మొలిస్తే బాగుచేశాం. హైదరాబాద్‌కు గోదావరి నీళ్లు తెచ్చి మెదక్ జిల్లాకు సింగూరు జలాలు ఇచ్చాం. ఎప్పుడైనా కాంగ్రెసోళ్లు చెక్ డ్యామ్‌లు కట్టారా.? కాళేశ్వరం, కొండపోచమ్మల ద్వారా సాగునీరు ఇస్తున్నాం.

కేసీఆర్ అంటే నమ్మకం, బీఆర్ఎస్ అంటే విశ్వాసం. కరోనా వచ్చినా రైతులకు రైతు బంధు వేశాం.బీఆర్ఎస్ పాలనలో ఏ ప్రభుత్వ పథకం ఆగలేదు. రైతు బంధు కింద 13 సార్లు రూ. 72 వేల కోట్లు ఇచ్చాం. రైతు భీమా ద్వారా రైతు కుటుంబాన్ని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వం. రైతు బీమా దండగ అని అసెంబ్లీలో కాంగ్రెసోళ్లు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెసోళ్లు అసెంబ్లీలో జుటా మాటలు మాట్లాడుతున్నారు. తెలంగాణ కోసం నేను మెదక్ జైల్లో మూడు రోజులున్నా.. తెలంగాణ కోసం పోరాడింది బీఆర్ఎస్. తెలంగాణలో బీఆర్ఎస్‌ది పేగుబంధం. తెలంగాణ కోసం రాజీనామాలు చేసింది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. తెలంగాణ ప్రజల మీద కమిట్మెంట్‌తో ఉన్నది బీఆర్ఎస్ పార్టీ. కాంగ్రెసోళ్లు అధికారం కోసం తహతహలాడుతున్నారు. కాంగ్రెసోళ్ల మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా ఏంటో చూపిద్దాం. మెదక్ ఎంపీ గెలవడం పక్కా ఎవరు అధైర్య పడొద్దు.. భవిష్యత్ మనదే. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమే. కేసీఆర్ ఏడుపాయల అభివృద్ధికి రూ 100 కోట్లతో జీవో ఇచ్చారు. అభివృద్ధి చేస్తారో లేదో చూద్దాం. మెదక్ పట్టణానికి రూ 50 కోట్ల జీవో ఇచ్చారు. ప్రజల నిర్ణయాన్ని శిరసావహిస్తాం." అని హరీష్ రావు అన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ వార్తలతో బీఆర్ఎస్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా గంటలోనే మీ ముందుంటానని ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజా క్షేత్రంలో కొట్లాడుదామని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# కొత్త లెక్కలతో బరిలోకి

వ్యూహాల పైన చంద్రబాబు తాజాగా రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తో సమావేశమయ్యారు. ఆ సమయంలో చంద్రబాబు, లోకేష్, పవన్, బాలయ్య పోటీ చేసే స్థానాల పైన చర్చ జరిగినట్లు తెలుస్తోంది. చంద్రబాబు ప్రస్తుతం పోటీ చేస్తున్న కుప్పంతో పాటుగా ఉత్తరాంధ్రలోని మరో స్థానం నుంచి పోటీ చేయాలని పీకే సూచించినట్లు తెలుస్తోంది. దీంతో, భీమిలి వైపు చంద్రబాబు చూస్తున్నట్లు సమాచారం. దీని ద్వారా ఉత్తరాంధ్రలో పార్టీకి మేలు చేస్తుందని భావిస్తున్నారు. అదే విధంగా పవన్ కల్యాణ్ భీమవరంతో పాటుగా తిరుపతి నుంచి పోటీ చేయటం ఖాయంగా కనిపిస్తోంది. గోదావరితో పాటుగా రాయలసీమ జిల్లాల్లో పవన్ ప్రభావం ఉండేలా ఆలోచన చేస్తున్నారు.

### మూడు ప్రాంతాల్లో ప్రభావం

నారా లోకేష్ పైన తాజాగా సీఎం జగన్ బీసీ వర్గానికి చెందిన నేతను బరిలోకి దింపాలని నిర్ణయించారు. దీంతో, అక్కడ లోకేష్ పోటీ చేయకుండా బీసీ వర్గానికి చెందిన నేతనే బరిలోకి దింపాలని పీకే సూచించినట్లు సమాచారం. లోకేష్ ను టీడీపీకి కంచుకోటగా ఉన్న హిందూపురం నుంచి పోటీకి దింపే ఆలోచన జరుగుతోంది. దీని ద్వారా లోకేష్ – పవన్ రాయలసీమ జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహించేలా కొత్త స్కెచ్ సిద్ధం చేస్తున్నారు. ఇక నందమూరి బాలయ్యను గుడివాడ లేదా ఉండి నుంచి పోటీకి దింపాలి దీని ద్వారా గోదావరి జిల్లాల్లో పవన్ – బాలయ్య కాంబినేషన్ పార్టీకి కలిసి వస్తుందని లెక్కలు వేస్తున్నారు. దీని పైన సర్వే నివేదికలు సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. మార్పులతో మూడు రీజియన్లలోనూ పార్టీకి కలిసి వస్తుందని భావిస్తున్నారు.

### కొత్త లెక్కలతో బరిలోకి

ఈ మార్పులు – చేర్పుల ద్వారా ఎదురయ్యే లాభ –నష్టాల పైన టీడీపీ అధినాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. చంద్రబాబు కుప్పంలో పోటీ చేస్తూనే మరో నియోజకవర్గం ఉత్తరాంధ్రలో ఉండేలా వ్యూహ రచన చేస్తున్నారు.

దీంతో ఉత్తరాంధ్రలో చంద్రబాబు, గోదావరి జిల్లాల్లో పవన్ – బాలయ్య, రాయలసీమలో పవన్ – లోకేష్ ఇలా పోటీలో ఉండటంతో మొత్తంగా సమీకరణాల పైన ప్రభావం పడుతుందని భావిస్తున్నారు. చంద్రబాబు రెండు సీట్లలో పోటీ చేయటం ద్వారా రాజకీయంగా ఎదురయ్యే విమర్శల పైనా చర్చ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, తెలంగాణలో కేసీఆర్ – రేవంత్, గతంలో ఎన్టీఆర్ రెండు నియోజకవర్గాల్లో పోటీ చేసిన సంగతిని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. దీనికి సంబంధించి మరో రెండు రోజుల్లో అధికారికంగా నిర్ణయం జరిగే అవకాశం ఉంది

# జనసేనలోకి వైసీపీ ఎమ్మెల్సీ

ఉన్నప్పుడు యువరాజ్యం విభాగం తరపున వంశీకృష్ణ యాదవ్ తనతో కలిసి పనిచేశారని, కలిసి రాజకీయ ప్రయాణ చేశారని పవన్ కళ్యాణ్ అన్నారు. అలాంటి వంశీకృష్ణ తిరిగి జనసేనలోకి రావడం సొంత ఇంటికి రావడం లాంటిదేనన్నారు. ఇది ఆరంభం మాత్రమేనన్న పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో తమ పార్టీలో మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తే జనసేన పార్టీ లక్ష్యం.

ఉన్నతమైన దశలో రాష్ట్రాన్ని నిలబెట్టే ప్రక్రియలో జనసేన పార్టీ కీలక భూమిక పోషిస్తుంది. వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో తెలుసుకొని మళ్లీ తిరిగి వస్తున్నారు. ఉత్తరాంధ్రలో జనసేన పార్టీ బలోపేతం అవుతోంది' అని పవన్ కళ్యాణ్ అన్నారు. 'వంశీకృష్ణ యాదవ్ మా పార్టీలోకి వస్తున్న సమయంలో వైసీపీపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. జనసేన భావజాలం నచ్చి పార్టీలోకి వస్తున్నానని చెప్పడం నన్ను ఆకట్టుకుంది. ఆయణ్ని ఒక నియోజకవర్గానికి సంబంధించిన నాయకుడిగా చూడటంలేదు.

ఆయన రాష్ట్ర నాయకుడిగా ఎదగాలి' అని పవన్ కళ్యాణ్ అన్నారు. వంశీకృష్ణ యాదవ్ నామినేటెడ్ ఎమ్మెల్సీ కాదని, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి ఎన్నికైన వ్యక్తి అని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గుర్తుచేశారు. సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి అని, అందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందించారని కొనియాడారు. జనసేన పార్టీ బలోపేతం కోసం పనిచేస్తారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వంశీకృష్ణ యాదవ్ విశాఖ నగరంలోని ఒక అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఐపీఎస్ అధికారి

# నవీన్ కుమార్ అరెస్ట్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సీనియర్ ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్‌ను సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాజీ ఐఏఎస్ అధికారి బన్వర్ లాల్ ఇంట్లో నవీన్ కుమార్ అద్దెకు ఉంటున్నారు. అయితే, నకిలీ పత్రాలను సృష్టించి తాను అద్దెకు ఉంటోన్న ఇంటిని సొంతం చేసుకోడానికి ఐపీఎష్ ప్రయత్నించినట్టు పోలీసులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం పోలీస్ అకాడమీలో జాయింట్ డైరెక్టర్‌గా విదులు నిర్వహిస్తున్న నవీన్ కుమార్.. అద్దెకు ఉంటోన్న భవనాన్ని చేజిక్కించుకోడానికి కుట్రలు చేసినట్టు ఫిర్యాదు అందడంతో కేసు నమోదయ్యాయింది. ఈ కేసులో రెండు రోజుల కిందట ఐపీఎస్ అధికారి భార్యను అరెస్ట్ చేశారు. ఫేక్ డాక్యుమెంట్లను రూపొందించిడంలో ఆమె కీలక పాత్ర పోషించినట్టు తెలుస్తోంది. ఈ కేసులో ఓర్సు సాంబశివరావు, ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్, ఆయన భార్య రూపా డింపుల్‌ను నిందితులుగా చేర్చారు. 2014లో జూబ్లిహిల్స్‌లో ని తన నివాసాన్ని సాంబశివరావుకు ఐదేళ్ల రెంటల్ అగ్రిమెంట్ చేశామని భన్వర్ లాల్ భార్య మనిలాల్ ఫిర్యాదులోపేర్కొన్నారు. 2019 లో అగ్రిమెంట్ అయిపోయిన తర్వాత ఇంటిని ఖాళీ చేయమన్నామని, రెంటల్ అగ్రిమెంట్‌కు విరుద్ధంగా నవీన్ కుమార్ అదే ఇంట్లో ఉంటున్నారని ఫిర్యాదు చేశారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి సంతకాన్ని ఫోర్జరీ చేశారని, తమ ఇంటిని అక్రమంగ కబ్జా చేయాలని చూస్తున్నారని భన్వర్ లాల్ సతీమణి ఆరోపించారు. గత నెల 17 న భన్వర్ లాల్ భార్య మనీలాల్ ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసి చేసి ఓర్సు సాంబశివరావు, రూపా డింపుల్‌ను ఈనెల 22న పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు, ఐపీఎస్ నవీన్ కుమార్ అరెస్టును 21 బీసీ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని నవీన్ కుమార్‌ను వెంటనే విడుదల చేయాలని కోరాయి. పోలీస్ అకాడమీలో గత ఆరేళ్లుగా తన సేవలను కొనసాగిస్తున్న నవీన్ కుమార్ వికారాబాద్‌లో ఎస్పీగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో డీసీపీగా విధులు నిర్వహించారు. అయితే, నవీన్ కుమార్‌ను అకారణంగా అరెస్ట్ చేశారని బీసీ సంఘాలు ధ్వజమెత్తాయి. విధులకు వెళ్తున్న ఆయన్ను 15 మంది పోలీసులు అరెస్ట్ చేసి సీసీఎస్‌కి తరలించారని ఆరోపించాయి. 'వెనుబడిన జాతిబిడ్డగా పుట్టడమే పాపమా ఒక ఐపీఎస్ అధికారిని ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా అరెస్టు చేయడం దారుణం నీతి నిజాయితీగా పని చేస్తున్న బీసీ బిడ్డ డాక్టర్ నవీన్ కుమార్ ప్రమోషన్ ఆపడానికి ఎన్నో ఎత్తుగడలు వేసి ఒక రిటైర్డ్ ఓసీ ఐఏఎస్ ఆఫీసర్ బన్వర్ లాల్ ఫిర్యాదు మేరకు ఇలాంటి చర్యలు చేపట్టడం తగదు' అని హెచ్చరించారు. ఒక బీసీ ఐపీఎస్ అయితే ఓర్వలేని అగ్రకులాలు చేసే కుట్ర ఇది అని దుయ్యబట్టాయి. 50% ఉన్న బీసీ జనాభాలో ఐపీఎస్‌లో తొమ్మిది శాతం కూడా లేకపోవడం సిగ్గుచేటుని, ఒక్కరు ఇద్దరు ఉంటే కూడా అగ్రకులాలు ఓర్వలేక ప్రమోషన్లు వస్తే తట్టుకోలేక మరొకసారి ఇలాంటి కార్యచరణ చేపడితే బీసీ ఎస్సీ ఎస్టీ బిడ్డలు ఊరుకోరని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యకులు ఆర్ కృష్ణన్న గారి నేతృత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి చక్కని పాలన కొనసాగిస్తున్నారని, కొందరు వ్యక్తిగత కారణాలతో ఈర్ష, ద్వేషాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తగదని హెచ్చరిస్తున్నాం అని ఓ ప్రకటన విడుదల చేసింది.

# కాంగ్రెస్ కూటమితో దేశ సమగ్రతకు ముప్పు

తనకున్న విద్వేషాన్ని బయటపెట్టుకుంది. ఇటీవలే కాంగ్రెస్ కూటమిలోని డీఎంకే పార్టీకి చెందిన ఓ నాయకుడు యూపీ, బిహార్ నుంచి వచ్చే హిందీ మాట్లాడేవాళ్లు, తమిళనాడుకు టాయిలెట్లు కడిగేందుకు వస్తారని చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరం, ఆక్షేపణీయమన్నారు. ఆయా ప్రాంతాలకు చెందిన కార్మికులు శ్రమనే నమ్ముకుని జీవనోపాధి కోసం దేశంలోని వివిధ ప్రాంతాలకు వలస వెళితే వారిని ఇంత నీచంగా అవమానించాల్సిన అవసరం ఉందా? శ్రమజీవులను అవమానించడం, కష్టపడి పనిచేసేవారికి అవహేళన చేయడం కాంగ్రెస్ పార్టీకి, వారితో అంటకాగుతున్న వారికి మొదట్నుంచీ అలవాటే. కుటుంబ రాజకీయాలే తప్ప సమాజం గురించి ఆలోచించడం తెలియని వారినుంచి ఇంతకన్నా గొప్పగా మరేం ఆశించగలమని ప్రశ్నిచారు.

### గోమూత్రంపైనా అసభ్యకర వ్యాఖ్యలు

ఇటీవల పార్లమెంటులో చర్చ సందర్భంగా రాజకీయ స్వార్థంతో కడుపునిండా ద్వేషాన్ని నింపుకుని మాట్లాడారు. గోమూత్రాన్ని తాగే రాష్ట్రాల్లోనే బీజేపీ గెలుస్తుందన్న ఆ ఎంపీ అహంకార పూరితమైన మాటలను యావత్ సమాజం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అంతకుముందు కూడా కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి పార్టీలు హిందుత్వాన్ని, సనాతన ధర్మాన్ని కించపరిచేలా మాట్లాడాయి. డీఎంకే పార్టీ సనాతన ధర్మాన్ని కేన్సర్, డెంగ్యూ, మలేరియాతో పోల్చింది. కొంతమంది కుహనా లౌకికవాదులు అహంకారపూరితంగా నోటికొచ్చినట్లు మాట్లాడటమే మేధావితనమని, గొప్పతనమని అనుకుంటున్నారు. ప్రతిసారీ హిందుత్వం, పేద ప్రజలపై తమ అక్కసును వెల్లగక్కడం ద్వారా 2024 ఎన్నికలకు తమ ఎజెండాను స్పష్టం చేస్తోంది. అధికారంలోకి వస్తే హిందుత్వాన్ని, హిందువులను నిర్మూలించడమే తమ ఆలోచన అని స్పష్టం చేస్తోంది. ఇలా మాట్లాడితే ప్రజల మనోభావాలు దెబ్బతింటాయేమోనని కూడా కాంగ్రెస్ పార్టీ ఆలోచించడం లేదని విమర్శఇంచారు.

### స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ ఇంతే

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ కాంగ్రెస్ పార్టీ ఇదే ధోరణితో ముందుకెళ్తోంది. 1947 నవంబర్లో నాటి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్, పరమపవిత్రమైన సోమనాథ్ ఆలయాన్ని పునరుద్ధరిద్దామని చెప్పారు. దీనికి గాంధీ అంగీకరించినా నాటి ప్రధాని నెహ్రూ వ్యూహాత్మకంగా అడ్డుకున్నారు. 1951 మే నెలలోనూ నాటి ప్రధానమంత్రి నెహ్రూ నాటి రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ గారికి లేఖ రాస్తూ సోమనాథ్ ఆలయ పున:ప్రాణప్రతిష్టలో (విదేశీ దురాక్రమణదారులు ధ్వంసం చేసిన ఆలయం) పాల్గొనవద్దని కోరారు. శ్రీ రాజేంద్రప్రసాద్ గారు వివిధ దేశాలనుంచి మట్టిని, వివిధ నదుల జలాలను సేకరించి ఈ కార్యక్రమాన్ని చాలా ఆడంబరంగా చేద్దామనుకుంటే విదేశాంగ కార్యదర్శి ద్వారా వివిధ దేశాల్లోని భారత అంబాసిడర్లకు లేఖలు రాసి రాష్ట్రపతి గారి మాటలను పట్టించుకోవద్దని ఆదేశించి హిందుత్వం పట్ల తన వ్యతిరేకతను చాటుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ, వారి కూటమిలోని పార్టీల అజెండా చాలా స్పష్టంగా కనబడుతోంది. కాంగ్రెస్ పార్టీ ఆలోచన, ముందుకు సాగుతున్న తీరు భారతదేశ అంతర్గత భద్రతను ప్రశ్నించేదిగా ఉంది. మెజారిటీ ప్రజల విశ్వాసాన్ని, అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ ప్రవర్తిస్తోంది. ఈ విషయాన్ని ప్రతి భారతీయుడూ గమనించి, ఖండించాలని అన్ని వర్గాల ప్రజలకు మనవిచేస్తున్నాను.

# ఉన్నదేంటో ప్రజలకు చెప్పేద్దాం

వచ్చిందనుకొని అధికారులు అందుకు అనుగుణంగా బడ్జెట్ ను తయారు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. వాస్తవంగా రాష్ట్ర ఆదాయమెంత.. ఉద్యోగుల జీతభత్యాలు, మనమిచ్చిన హామీలకు, చేయాల్సిన పనులకు ఎంత ఖర్చవుతుంది? అని పక్కాగా అంచనాలను రూపొందించాలని ఆదేశించారు. అప్పులు, చెల్లించాల్సిన బకాయిలు, నెలసరి ఖర్చులన్నింటిపై స్పష్టత ఉండాలని, ఎలాంటి దాపరికం లేకుండా ఆదాయ వ్యయాల ముఖచిత్రం ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలని సీఎం సూచించారు. ఎవరో కొందరు వ్యక్తులను సంతృప్తిపరిచే పని లేదని, తెలంగాణ ప్రజలను సంతృప్తి పరచాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని అన్నారు.ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన గురుతరమైన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని అధికారులకు గుర్తు చేశారు. అందుకే ప్రజల కోణంలో బడ్జెట్ ఉండేలా ప్రత్యేక కసరత్తు చేయాలని కోరారు. గతంలో అప్పులు దాచి, ఆదాయ వ్యయాలను భూతద్దంలో చూపించాల్సిన అవసరం లేనే లేదని అన్నారు.

ఉన్నది ఉన్నట్లు రాష్ట్ర ఆదాయ స్థితిగతులను జనం ముందు ఉంచాలని సూచించారు. అడ్డగోలు ఖర్చులు, అనవసర వ్యయం, దుబారా లేకుండా చూడాలని కోరారు. తప్పనిసరయితే తప్ప ప్రభుత్వం తరపున ఇచ్చే ప్రకటనలు తగ్గించాలని, కొత్త వాహనాల కొనుగోలు చేయకుండా, ఇప్పుడు ఉన్న వాహనాలనే వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు

. గత ప్రభుత్వం ఎన్నికల్లో గెలువకముందే 22 ల్యాండ్ క్రూయిజర్లను కొనుగోలు చేసిన విషయం ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనన్ని గ్రాంట్లను రాబట్టేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వివిధ శాఖలు, స్కీముల వారీగా కేంద్రం అందించే మ్యాచింగ్ గ్రాంట్ ను నూటికి నూరు పాళ్లు సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. కొంతమేరకు రాష్ట్రం వాటా చెల్లిస్తే కేంద్రం తన వంతు వాటాగా ఇచ్చే నిధులను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోవద్దని అధికారులను అప్రమత్తం చేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వానికి పేరు వస్తుందనో లేదా రాష్ట్ర ప్రభుత్వానికి పెద్దగా పేరు వచ్చేది లేదనో బేషజాలకు పోవద్దని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, ఇక్కడి ప్రజల సంక్షేమమే అంతిమ లక్ష్యంగా బడ్జెట్ కసరత్తు జరగాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, సెక్రటరీ టి.కె.శ్రీదేవి, జాయింట్ సెక్రెటరీ కె.హరిత, డిప్యూటీ సీఎం ఓఎస్డీ కృష్ణభాస్కర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# షర్మిలకు కాంగ్రెస్ హైకమాండ్ పిలుపు

సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే షర్మిల భర్త అనిల్ కుమార్ ఢిల్లీలో ఉన్నారు.

### ఏపీ కాంగ్రెస్ నేతలతో హైకమాండ్ చర్చలు

మరో వైపు ఏపీ కాంగ్రెస్ కొత్త ఇంచార్జ్ మాణిగం ఠాగూర్ తో సహా ఏపీ ముఖ్య నేతలంతా ఢిల్లీ వెళ్లారు. అధిష్టానంతో ఏపీ కాంగ్రెస్ నేతలు సమావేశం కానున్నారు. అధ్యక్షుడు ఖర్గే నేతృత్వంలో ఏపీ పీసీసీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ఏపీ అసెంబ్లీ, లోకసభ ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు, ఏపీలో పొత్తులపై నిర్ణయం తీసుకోనున్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీని పునరుత్తేజపరిచేలా నిర్ణయాలను అధిష్టానం తీసుకోనున్నట్లుగా చెబుతున్నారు.

### తెలంగాణకు బదులుగా ఇక ఏపీలోనే రాజకీయాలు చేసే చాన్స్

షర్మిల తెలంగాణ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో తన పార్టీవి విలీనం చేయాలనుకున్నారు. ఈ అంశంపై డీకే శివకుమార్ సాయంతో హైకమాండ్ తో చర్చలు జరిపారు. ఓ సారి ఢిల్లీకి వెళ్లి సోనియాతో కూడా సమావేశం అయ్యారు. కానీ తెలంగాణ కాంగ్రెస్ నేతల నుంచి వ్యతిరేకత రావడంతో ఆగిపోయారు. తర్వాత ఆమెను తెలంగాణ రాజకీయాల్లో కంటే ఏపీ రాజకీయాల్లో పార్టీ బలోపేతం కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. షర్మిల వల్ల ఏపీలో పార్టీకి మేలు జరుగుతుందని సూచించారు. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ సంప్రదింపులు జరపడంతో ఏపీలో రాజకీయాలు చేసేందుకు అంగీకరించినట్లుగా తెలుస్తోంది.

### వైసీపీ వెళ్లిన కాంగ్రెస్ ఓటు బ్యాంక్ తిరిగి వస్తుందా.?

ఏపీలో సీఎం జగన్ సొంత పార్టీ వైసీపీని పెట్టుకోవడంతో అక్కడ కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం అయింది. కాంగ్రెస్ కు సరైన నాయకుడు లేకపోవడంతో క్యాడర్, లీడర్లు అంతా జగన్ వెంట వెళ్లిపోయారు. అప్పట్నుంచి నాయకత్వ సమస్య ఉంది. ఇప్పుడు షర్మిల రాకపోతే ఆ సమస్య తీరుతుందని కాంగ్రెస్ పార్టీని గతంలో ఆదరించిన వర్గాలన్నీ మళ్లీ కాంగ్రెస్ వైపు వస్తాయని నమ్ముతున్నారు. షర్మిల కూడా గట్టిగా తన రాజకీయ భవిష్యత్ కోసం ప్రయత్నించాలని ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలని కోరుకుంటున్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాటం ఆగదు ఎమ్మెల్సీ కవిత



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి ఇంట్లో చాయ్ బిస్కెట్ కార్యక్రమం పాల్గొన్న కవిత ప్రజా పాలన దరఖాస్తులపై స్పందించిన ఎమ్మెల్సీ కవిత మొదట కొత్త రేషన్ కార్డు మంజూరు చేసిన తర్వాత ఇతర పథకాలు ఇవ్వండి. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న 44 లక్షల మంది లబ్ధిదారులకు యధావిధిగా 4 వేల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని సూచిస్తున్నాము. పెన్షన్ల కోసం మళ్లీ కొత్త దరఖాస్తులు క్యూ లైన్లు అవసరమా.? రాష్ట్రంలో ఇప్పటికీ చాలామంది రైతులకు రైతుబంధు రాలేదని చర్చిస్తున్నారు. ప్రజా పాలన దరఖాస్తులు నిరుద్యోగ భృతి గురించి ఎందుకు చెప్పలేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు జనవరి ఒకటి నుంచి 200 లోపు యూనిట్లు వాడే కరెంటుకు బిల్లు కట్టన అవసరం లేదు. టిఆర్ఎస్కు కాంగ్రెస్కు మధ్య రెండు శాతం ఓట్లు మాత్రమే తేడా. ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం.

# దత్త జయంతి కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



డిచ్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం లో దత్త జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి దత్త జయంతి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి తర్వాత ఎండిఓ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమం లో పాల్గొన్న భూపతి రెడ్డి ఆయన మాట్లాడుతు అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎవరు కూడా అపోలో నమ్మవద్దని అన్నారు. రేపటి నుండి ఆరో తేదీ వరకు ప్రజల నుండి దరఖాస్తులు తీసుకుని సంక్షేమ పథకాలు అందేలాగా చూస్తాము. ఒకటొకటిగా చేస్తున్నాం అన్నీ చేస్తాం ఎవరు ఎన్ని రకాలు చెప్పినా చేస్తామని అన్నారు.

# మింట్ కంపౌండ్‌లో కారు దగ్ధం



**హైద్రాబాద్** హైద్రాబాద్ మింట్ కాంపౌండ్ లో రోడ్డుపై వెళ్తున్న ఓ కార్ లో మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్ కారు ఆపి బయటికి వచ్చేసాడు. ఘటనలో కారు పూర్తిగా దగ్ధం అయింది. సంఘటన స్థలానికిచేరుకున్న జీహెచ్ ఎంసి వాటర్ ట్యాంకర్, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేసారు. సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బార్బీ లాల్‌గా కాజల్

ముంబై నుంచి వచ్చి తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది కాజల్ అగర్వాల్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది టాప్ హీరోయిన్‌గా తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. పక్కా ప్రొఫెషనల్‌గా ఉండే ఈ భామ సెకండ్ ఇన్సింగ్స్‌లో కూడా ఏ మాత్రం తగ్గదేలే అంటోంది. ఇటీవలే స్లీవ్ లెస్ టాప్‌లో సంప్రదాయ చీరకట్టులో ధగ ధగ మెరుస్తున్న స్టిల్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాయి. తాజాగా ఈ కలువ కండ్ల సుందరి బార్బీ డాళ్‌గా మారిపోయింది. గ్రే షార్ట్, బ్లూ టాప్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. కాజల్ అగర్వాల్ ఈజ్ బ్యాక్ అన్నట్టుగా ఉన్న తాజా స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.

2023లో భగవంత్ కేసరి సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది కాజల్. ఈ భామ ప్రస్తుతం శంకర్-కమల్ హాసన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ బ్యూటీ మరోవైపు హిందీలో ఉమ, తెలుగులో సత్యభామ సినిమాల్లో నటిస్తోంది. మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఇండియన్ 2లో తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయిందని, సత్యభామ కోసం లేట్‌నైట్ షూట్స్‌కు వెళ్తున్నానని ఇటీవలే చిట్‌చాట్‌లో చెప్పిన విషయం తెలిసిందే.



## 12ననే గుంటూరు కారం రిలీజ్
## కొత్త పోస్టర్‌తో క్లారిటీ ఇచ్చిన యూనిట్



సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషనలో అతడు, ఖలేజా చిత్రాల తర్వాత ముచ్చటగా తెరకెక్కుతున్న మూడవ చిత్రం గుంటూరుకారం. సినిమా మొదలైన దగ్గరి నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తూ వస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా పోస్టర్స్ విడుదల చేసి సినిమాపై అంచనాలను మరింతగా పెంచేశారు. ఫ్యామిలీ యాక్షన్ ఎంట్‌టైనర్‌గా వస్తున్నఈ సినిమాను త్రివిక్రమ్ సొంత బ్యానర్ హారిక హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా, రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, హైపర్ ఆది, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తుండగా తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన రెండో పాట ఏం బాగోలేదంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోవడంతో ఈ పాటకు లిరిక్స్ అందించిన రామజోగయ్య శాస్త్రి వంటి వారు సామాజిక మాధ్యమం ఎక్స్‌కు గుడ్‌బై చెప్పాల్సి వచ్చింది. అదేవిధంగా ఈ విషయంలో నిర్మాత చేసిన ఓ ట్వీట్ తీవ్ర వివాదానికి దారి తీయగా అఖరుకు మహేశ్‌బాబు ఎంట్రీ అయి యూనిట్‌పై ఆసహనం వ్యక్తం చేసినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆ వార్తలన్నింటికీ ఫుల్‌స్టాప్



పెడుతూ చిత్ర యూనిట్ రెండు రోజుల క్రితం శ్రీలీలతో కలిసి మహేశ్ మాస్ డ్యాన్స్ పాటకు సంబంధించిన ఫొటో విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అప్పటి వరకు సినిమాపై వస్తున్న నెగిటివిటీని తగ్గించింది. తాజాగా బుధవారం ఉదయం గుంటూరు కారం సినిమా నుంచి మహేశ్‌బాబు స్టైలిష్ లుక్స్ పోస్టర్స్‌ని విడుదల చేసి జనవరి 12న వస్తున్నాం అంటూ ప్రకటించారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్స్‌తో సినిమాపై హైప్ పెంచుతూనే అభిమానుల్లో క్రేజ్ తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు. అంతేగాక ఈ లుక్స్ విడుదల చేయడం ద్వారా సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టినట్టు తెలుస్తుంది.

# డెవిల్ దర్శకుడిని మార్చేశారు
## ఆవేదనతో లేఖ రాసిన నవీన్ మేడారం






బింబిసార లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్ నుంచి వస్తున్న తాజా చిత్రం డెవిల్. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 29న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు మొదట నవీన్ మేడారం దర్శకత్వం వహించిన విషయం తెలిసిందే. అనూహ్యంగా అతడి పేరును తీసేసి ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తున్న అభిషేక్ నామా పేరు దర్శకుడిగా పోస్టర్‌లో ఉంది. ఇక విడుదలకు ఇంకా రెండు రోజులు ఉంది అనగా.. ఈ వివాదంపై తాజాగా నవీన్ మేడారం ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. డెవిల్ సినిమాకు ప్రాణం పోసేందుకు నేను మూడేళ్లకు పైగా కష్టపడ్డాను. మొదట కాన్సెప్ట్ ఆ తర్వాత స్క్రిప్ట్, కాస్ట్యూమ్స్ ఎంపిక చేసుకోవడం, లొకేషన్స్, సెట్స్ ఇలా ప్రతి అంశంలో నా ప్రమేయం ఉంది. డెవిల్ చిత్రాన్ని మొత్తం నేను 105 రోజుల పాటు వైజాగ్, కరైకుడి, హైదరాబాద్ లాంటి లొకేషన్స్ లో చిత్రీకరించాను. కేవలం చిన్న ప్యాచ్ వర్క్ మాత్రం నేను చేయలేదు. డెవిల్ పూర్తిగా నా క్రియేషన్. నాకు ఇది కేవలం ప్రాజెక్ట్ కాదు, ఇది నా బిడ్డ, ఎవరు ఏమి చెప్పినా, ఇది నవీన్ మేడారం సినిమా. ఇన్ని రోజులపాటు నేను ఓపికతో సైలెంట్ గా ఉన్నాను. నా మౌనాన్ని కొందరు చేతకాని తనంగా భావించారు. ఇప్పుడు చెబుతున్నా డెవిల్ చిత్రం తెరకెక్కించే సమయంలో నేను ఎలాంటి తప్పు చేయలేదు. అహంకారం, దురాశతో తీసుకున్న కొన్ని నిర్ణయాల ఫలితంగానే నేడు ఇలాంటి వివాదం మొదలైంది. ఇటీవల ప్రచురితమవుతోన్న కథనాల్లో చెప్పినట్లు.. సినిమా, లేదా చిత్రబృందానికి సంబంధించిన ఏ వ్యక్తిపైనా నేను చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదు. నేను తీసిన సినిమాకు దర్శకుడిగా నాకు క్రెడిట్ ఇవ్వనందుకు ఎంతో బాధపడుతున్నా. కానీ డెవిల్ చిత్రం వల్ల నాకు వచ్చిన అనుభవం, ప్రతిభ, కాన్ఫిడెన్స్ నాతోనే ఉంటాయి. కళ్యాణ్‌రామ్ సార్ 'డెవిల్' కోసం ఎంతో శ్రమించారు. ఈ సినిమా కోసం నాకు అండగా నిలిచిన కళ్యాణ్‌రామ్ సార్‌కి, ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు. 'డెవిల్' బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం నాకు ఉంది, డిసెంబర్ 29, 2023న అందరూ థియేటర్లలో సినిమాను చూడాలని కోరుతున్నాను. ప్రస్తుతం నా ఫోకస్ అంతా నా కెరీర్ పైనే ఉంటుంది. నేను కొత్త సినిమాకు సంతకం చేశాను. త్వరలో వివరాలను ప్రకటిస్తాను. ధన్యవాదాలు అంటూ నవీన్ మేడారం రాసుకోచ్చాడు.

# ఎస్..ఉగ్రం కథనే సలార్‌గా మలిచా
## దర్శకుడు ప్రశాంత్ నీల్ వెల్లడి




సలార్ కథ విషయంలో క్లారిటీ ఇచ్చారు దర్శకుడు ప్రశాంత్ నీల్. చాలా రోజులుగా ఆడియన్స్‌ను కన్‌ఫ్యూజ్ చేస్తున్న విషయంపై కుండబద్దలు కొట్టేశారు. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చి త్ర యూ ని ట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు. ÷నైల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు. ఫైనల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఎస్... ఉగ్రం కథ, సలార్ కథ ఒకటే అంటూ అసలు విషయం బయట పెట్టారు ప్రశాంత్ నీల్. కానీ మేకింగ్, టేకింగ్, టెక్నికల్ వాల్యూస్ ఇలా ప్రతీ దాంట్లో ఉగ్రంకు సలార్‌కు చాలా డిఫరెన్స్ ఉంటుందని చెప్పారు. జస్ట్ ఆ కథలో సోల్ మాత్రమే తీసుకొని ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల స్థాయికి తగ్గట్టుగా కొత్త ట్రీట్మెంట్‌తో సలార్‌ను రూపొందిం చానని చెప్పారు. ఎన్నో కథలు సిద్ధంగా ఉన్న సలార్‌కు ఉగ్రం కథనే ఎంచుకోవాడానికి రీజన్ ఏంటో కూడా చెప్పారు ప్రశాంత్ నీల్. ఉగ్రం ఆయన తొలి సినిమా, అలాగే ఆ సినిమా విషయంలో ఎన్నో ఇబ్బందులు ఫేస్ చేశారు ప్రశాంత్ నీల్. ఆ సినిమా మేకింగ్ కోసం నాలుగేళ్లు కష్టపడ్డారు. రిలీజ్ విషయంలోనూ సమస్యలు ఎదురయ్యాయి. రిలీజ్ తరువాత సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చినా.. పైరసీ కారణంగా సినిమా అనుకున్న స్థాయిలో పెర్ఫామ్ చేయలేదు. అందుకే మరోసారి ఆ కథ సత్తా ఎంటో చూపించాలన్న ఉద్దేశంతో అదే పాయింట్‌తో సలార్‌ను రూపొందించానని చెప్పారు.

# ఫిబ్రవరి 2న బ్యాండ్ మేళం



సుహాస్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' కు రిలీజ్ డేట్ ఫిక్సయింది. ఈ సినిమాలో మ్యారేజ్ బ్యాండ్ లీడర్ మల్లి క్యారెక్టర్‌లో సుహాస్ కనిపించనున్నారు. 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా దుశ్యంత్ కటికినేని దర్శకత్వంలో తెరకెక్కుతోంది. కామెడీ డ్రామా నేపథ్యంలో రూపుదిద్దుకుంటోన్న ఈ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమా విడుదల తేదీని తాజాగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుపుతూ ఓ ఆసక్తికరమైన పిక్‌ని మేకర్స్ వదిలారు. ఈ పిక్‌లో గుండుతో ఉన్న సుహాస్.. అద్దం ముందు నిలబడినట్లుగా చూపించారు. అయితే అద్దంలో మాత్రం జుట్టుతో ఉన్నట్లుగా కనిపిస్తుండటం చూస్తుంటే.. ఇదే సినిమాకు కీ పాయింట్ అనేది అర్థమవుతోంది. వైవిధ్యమైన కథా కథనాలతో తెరకెక్కిన ఈ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమా థియేటర్స్‌లో ఆడియెన్స్‌కు యూనిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇస్తుందని చిత్రబృందం ఆశిస్తోంది.

# కొరియన్ నటుడు
## లీకున్ అనుమానాస్పద మృతి



ప్రముఖ దక్షిణ కొరియా నటుడు లీ సున్ కున్ 48 బుధవారం ఉదయం సియోల్ లోని ఓ పార్క్ వద్ద పార్క్ చేసి ఉన్న కారులో అనుమానాస్పద స్థితిలో మరణించి ఉండడాన్ని అక్కడి పోలీసులు గుర్తించారు. అయితే లీ సున్ మరణంపై అనుమానాలు వ్యక్తమవుతున్న క్రమంలో అతని ఇంటి వద్ద రాసి పెట్టి ఉంచిన ఓ సూసైడ్ నోట్‌ను గర్తించినట్టు తెలిసింది. 92వ ఆస్కార్ విజేతగా నిలిచిన పారాసైట్ చిత్రంలో పార్క్ డాంగ్ ఇక్ అనే ధనవంతుడి పాత్రలో నటించి ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్న లీ సున్ కున్ అంతకుముందే థ్రిల్లర్ హెల్ప్‌లెస్ (2012), రొమాంటిక్ కామెడీ జానర్‌లో వచ్చిన ఆల్ అబౌట్ మై వైఫ్ (2012), క్రైమ్ / బ్లాక్ కామెడీగా వచ్చిన ఎ హార్డ్ డే (2014)లో పోషించిన పాత్రలతో కొరియాలో ఓ అగ్ర నటుడిగా ఎదిగారు. 1975 లో జన్మించిన లీ సున్ కున్ చిన్నచిన్న పాత్రలను కూడా పోషిస్తూ వచ్చి హీరోగా మారి తోటి నటి జియోన్ హై జిన్‌ను 2009లో పెళ్లి చేసుకున్నాడు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇదిలాఉండగా దక్షిణకొరియాలో డ్రగ్స్ కు సంబంధించిన కేసులను అక్కడి ప్రభుత్వం తీవ్ర నేరంగా పరిగణిస్తుంది. ఇక్కడి దేశీయులు బయట దేశాలలో ఉన్నప్పుడు డ్రగ్స్ తీసుకున్నా మళ్లీ తమ దేశానికి వచ్చాక దానిపై సమాధానం ఇచ్చుకోవాలనేంతగా కఠినంగా ఇక్కడి చట్టాలు ఉంటాయి. ఒకవేళ డ్రగ్స్ తీసుకున్నది నిజమేఅని తేలితే 5 నుంచి 14 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం కూడా ఉంటుంది. ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా హీరో లీ సున్ డ్రగ్స్ తీసుకుంటున్నాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. పలుమార్లు విచారణలకు సైతం హాజరై టెస్టులు చేయించుకున్నాడు. అయితే గత అక్టోబర్‌లో సియోల్‌లోని ఓ బార్ ఉద్యోగితో కలిసి డ్రగ్స్ తీసుకున్నట్లు మరోమారు ఆరోపణలు రాగా ప్రస్తుతం ఈ కేసు విషయంలో విచారణ ఎదుర్కుంటున్నారు. దీంతో అదే సమయంలో తను నటిస్తున్న నో వే ఔట్ అనే టీవీ సిరీస్ నుంచి తప్పించడం ఆయన కాస్త మనోవేదనకు గురైనట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో లీ భార్య మూడు రోజుల నుంచి లీ సున్ కున్ కనబడడం లేదని,ఇంట్లో ఓ లెటర్ లభించిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఈ కేసును పరిశోధిస్తున్న సమయంలోనే ఓ పార్కు వద్ద ఆగి ఉన్న కారులో ఆయన మృతదేహాన్ని గుర్తించారు. పోలీసుల సమగ్ర విచారణ అనంతరం లీ సున్ కున్ ని హత్యా లేక ఆత్మహత్యా అనేది తెలుస్తుంది.

# భారీ అక్రమ ఫంక్షన్ హాల్ షెడ్ నిర్మాణం

- నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్న కాప్రా ఏసిపి
- జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన స్పందన కరువు
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో లంచాలకు అలవాటు పడ్డ అధికారులు చర్యలు మరిచారా.?
- కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ షెడ్ల నిర్మాణానికి భారీగా లంచాలే కారణమా.?
- జిహెచ్ఎంసిలో విజిలెన్స్ విభాగం విధులు నిర్వహిస్తుందా.? అధికారులు నిద్రపోతున్నారా.?



**నాచారం( ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసిలో విజిలెన్స్ విభాగ అధికారులు డ్యూటీ చేయడం మానేశారా.? నెలనెలా జీతాలు తీసుకొని పైన వచ్చే మామూళ్లతో సర్దుకుపోతున్నారన్న ఆరోపణ వినిపిస్తున్నాయి. ఎల్బీనగర్ జోనల్ పరిధిలోని కాప్రా సర్కిల్ నందు నాచారం డివిజన్ లో ఇలాంటి అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్ కోసం యదేచ్ఛగా భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్కిల్ పరిధిలో అధికారులు డ్యూటీ చేయడం మానేశరని కేవలం లంచాలు తీసుకోవడానికి పరిమితమైనరన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమార్కులు నిబంధనలు తుంగలో తొక్కి అధికార పార్టీకి చెందిన నాయకుల అండదండలు ఉండడంతోనే అక్రమ షెడ్ల నిర్మాణ పనులు కానిచ్చేస్తున్నారు. దీంతో మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ పంకజ పలు సందర్భాలలో తెలిపిన ఇప్పటివరకు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. జోనల్ కమిషనర్ కనీసం ఏరోజైనా సర్కిల్ పరిధిలో పర్యటించి పర్యవేక్షించారంటే అంత సీన్ లేదని స్థానికులు మండిపడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అవినీతి అక్రమాలనే ఇప్పుడు కూడా అలాగే కొనసాగించడం ప్రజలని విస్మయానికి గురిచేస్తుంది. అయితే ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గెలవడంతో అవినీతి అక్రమాలు అలాగే కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత భారీ షెడ్ నిర్మాణం ఉప్పల్ నియోజకవర్గంలో ఎక్కడా లేదని దీని వెనక పెద్ద తలకాయలు ఉన్నాయని లక్షల్లో చేతులు మారినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. జిహెచ్ఎంసిలో కఠిన నియమ నిబంధనలు ఉన్నప్పటికీ ఆచరించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని మామూళ్లకు అలవాటు పడి వాటిని పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు చేస్తే టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప అక్రమ షెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోకపోగా అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు చెబుతున్నారు. భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలపై అధికారులను వివరణ కోరగా సర్కిల్ పరిధిలోని అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయా ఆ విషయం ఇంకా మా దృష్టికి రాలేదంటూ తెలియని స్థితిలో అధికారులు వ్యవహరించడం వాళ్ళ అవినీతి అక్రమాలకు నిలువుటద్దంగా మారింది. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ పంకజ, ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణాదారులపై, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు. ఇలాంటి అక్రమ షెడ్లలోనే అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న అధికారులు మాత్రం ధనార్జన ధ్యేయంగా అక్రమ సొమ్ముకు అలవాటు పడి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. ఇప్పటికైన రేవంత్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందో అవినీతిని ప్రోత్సహిస్తుందో వేచి చూద్దాం.

## ప్రజా ప్రతినిధుల అండతో షెడ్ నిర్మాణమా.?



కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ ని వివరణ కోరగా సర్కిల్ నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని నోటీసులు జారీ చేయడం జరిగిందని నిర్మాణ పనులు ఆపాలని తెలిపిన ఓ ప్రజా ప్రతినిధి అండదండలతో అధికారులను లెక్క చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధుల ఆగడాలు అవినీతి ఆక్రమాలపై ఎక్కువవుతున్నాయి ఎలక్షన్ల ముందు అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం అన్న ప్రజాప్రతినిధులు గెలిచిన తర్వాత అవినీతి అక్రమాలకు సపోర్ట్ చేస్తూ అక్రమ మార్గంలో కోట్లు గడిస్తున్నారు. మరి దీనిపై కొత్తగా ఎన్నుకోబడిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# కరోనా కల్లోలం

## - 109కి జేఎన్.1 వేరియంట్ కేసులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటివరకు దేశంలో మొత్తం 109 జేఎన్ 1 సబ్ వేరియంట్ కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరోవైపు.. గత 24 గంటల్లో దేశంలో 529 కరోనా కేసులు వెలుగు చూసినట్లు తెలిపింది. కొవిడ్ బారిన పడి మరో ముగ్గురు మృత్యువాత పడినట్లు పేర్కొంది. ఈ కొత్త కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 4093 కి చేరినట్లు వివరించింది. ఇక కరోనాతో చనిపోయిన ముగ్గురిలో ఇద్దరు కర్ణాటకకు చెందిన వారు కాగా మరొకరు గుజరాత్‌కు చెందిన వారిగా గుర్తించారు. కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 ఇప్పటివరకు దేశంలోని 7 రాష్ట్రాల్లో వెలుగుచూసింది. ప్రస్తుతం దేశంలో 109 కేసులకు పెరిగాయి. ఇందులో అత్యధికంగా గుజరాత్‌లో నమోదయ్యాయి. గుజరాత్‌లో జేఎన్ 1 వేరియంట్‌కు సంబంధించిన 34 కేసులు వెలుగు చూశాయి. ఇది కాకుండా గోవాలో 18, కర్ణాటకలో 8, మహారాష్ట్రలో 7, కేరళ 5, రాజస్థాన్ 5, తమిళనాడు 4, తెలంగాణలో 2 జేఎన్ 1 వేరియంట్ కేసులు బయటపడ్డాయి. ఇక కేరళలో గత 24 గంటల్లో 353 మంది రోగులు కరోనా బారిన పడ్డారు. అయితే కేరళలో ఒక్కరోజే 495 మంది రోగులు కోలుకోవడం ఉపశమనం కలిగిస్తోంది.

గత 24 గంటల్లో కర్ణాటకలో 74 మందికి, తమిళనాడులో 14 మందికి, గుజరాత్‌లో 9 మందికి కరోనా వైరస్ సోకింది.మరోవైపు కరోనా మహమ్మారి నుంచి కోలుకున్న వారి సంఖ్య 4.4 కోట్లకు పెరిగింది. జాతీయ రికవరీ రేటు 98.81 శాతం, మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. దేశంలో ఇప్పటివరకు 220.67 కోట్ల కొవిడ్ వ్యాక్సిన్‌లు పంపిణీ చేసినట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. కాగా, కరోనా కేసులతోపాటు మరణాలు పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. కరోనా పరీక్షలు పెంచాలని, బాధితులకు అవసరమైన చికిత్సను అందించాలని సూచించింది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తోంది. కరోనాకు సంబంధించి ఇప్పటికే పలు కీలక మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. ప్రతి ఒక్కరూ మాస్కుప్పనిసరిగా ధరించాలని సూచించింది. బయటకు వచ్చినప్పుడు విధిగా మాస్క్‌ధ్వసుకోవాలని కోరింది. ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు పాటించడం, పరిశుభ్రత విషయంలోనూ పలు జాగ్రత్తలు తీసుకుంటూ పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవడం వంటివి చేయాలని సిఫార్సు చేసింది. పలు రాష్ట్రాలు కూడా మాస్కులను తప్పనసరి చేస్తున్నాయి.

# తూకాల్లో మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులు

- వినియోగదారుల జేబులను గుల్ల చేస్తున్న పత్తా లని అధికారులు
- ఫుట్‌పాత్ వ్యాపారాలపై కనుమరుగైన తూనికల శాఖాధికారుల చర్యలు
- వ్యాపారులు, అధికారుల పరస్పర ఒప్పందాలతోనే ప్రజలను దోచుకుంటున్నవైనం
- అధికారుల కనుసైకిల్లోనే ఫుట్‌పాత్‌లపై అక్రమ దందాలు కొనసాగుతున్నాయంటున్న స్థానికులు
- తూనికల కొలతల శాఖ అధికారులు డ్యూటీ చేస్తున్నారా.? అసలు ఎప్పుడైనా ప్రజలకు అందుబాటులో ఉన్నారా.?
- తూనికల కొలతల శాఖ వల్ల ప్రజలకు కనీస ఉపయోగం లేదంటున్న నగరవాసులు
- ఈ శాఖ అధికారులకు ఒకపక్క జీతాలు 100% లంచాలు.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పెద్ద పెద్ద వ్యాపార మాల్స్ నుండి ఫుట్‌పాత్‌ల పై వ్యాపారాలు చేసుకునే కొందరు వ్యాపారస్తులు తూకాల్లో అక్రమాలకు పాల్పడుతూ అందినకాడికి దండుకుంటూ వినియోగదారుల జేబులకు పెద్ద ఎత్తున చిల్లులు పెడుతున్నారు. పాపం అంతగా గమనించని వినియోగదారులు అధిక సంఖ్యలో మోసపోతుండటం గమనార్హం. ఇన్ని మోసాలు జరుగుతుంటే తూనికల కొలతల శాఖ అధికారులు ప్రభుత్వ కారులో తిరుగుతూ ఏసీ గతంలో కూర్చుంటూ హాయిగా నెల జీతాలు తీసుకుంటూ వ్యాపారస్తులతో అంతర్గత ఒప్పందాలు చేసుకొని 100% లంచాలు వసూలు చేస్తూ డ్యూటీ చేయడం మానేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం నెలకో రెండు నెలలకో ఒక్కసారైనా షాపింగ్ మాల్స్ పై ఫుట్‌పాత్ వ్యాపారాల వ్యవహారంపై తూనికలు, కొలతల శాఖాధికారులు పర్యవేక్షించకపోవడంతో వ్యాపారస్తులు రెచ్చిపోతూ వినియోగదారుల జేబుల నుండి అధిక మొత్తంలో డబ్బులు లాగి సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫుట్‌పాత్‌లపై నిత్యం పండ్లు, కూరగాయల, చికెన్ సెంటర్లు విక్రయాలు అదేవిధంగా ప్రత్యేకంగా శని, ఆదివారాల్లో చేపల విక్రయాలు, నాటుకోడి చికెన్ విక్రయాలు, మటన్ విక్రయాలు జోరుగా కొనసాగుతుంటాయి. ఇలాంటి అనేక రకాల వ్యాపారాలతో పాటు కిరాణా షాపులు, చికెన్‌సెంటర్లు, సూపర్‌మార్కెట్, షాపింగ్ మాల్స్ వంటి అనేక వ్యాపార సముదాయాలపై ఏనాడూ కూడా తూనికలు కొలతల శాఖాధికారులు దాడులు చేసి పర్యవేక్షించిన దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కోటి హ్యాబిట్స్ ఉప్పల్, తార్నాక, మల్కాజ్గిరి ఈసీఐఎల్ కుషాయిగూడ, ప్రగతినగర్ బావార్చి సెంటర్ నుండి బతుకమ్మ ఘాట్ వరకు అదేవిధంగా గాజులరామారం, షాపూర్‌నగర్, సూరారం ఇలా అనేక ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై అనేక రకాల వ్యాపార సముదాయాలు వినియోగదారులతో నిత్యం కిటకిటలాడుతుంటాయి. ఇంత రద్దీగా ఉండే వ్యాపారాలపై పర్యవేక్షించాల్సిన తూనికలు కొలతల శాఖాధికారులు తమ విధులను పూర్తిగా మరిచారా లేక ఫుట్‌పాత్ వ్యాపారస్తులు, పలు షాపుల యజమానులు ఇచ్చే ముడుపులకు వారి విధులు తాకట్టు పెడుతున్నారా.? అర్థం కావడం లేదని, అసలు తూనికలు కొలతలు శాఖ వ్యవస్థ మన తెలంగాణ రాష్ట్రంలో ఉందా అనే సందేహాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. కంచె చేను మేసిన చందంగా తూనికలు కొలతల శాఖాధికారులు వ్యాపారస్తులతో కుమ్మక్కై వారి వద్ద నుండి లంచాలు తీసుకుంటూ వినియోగదారులకు మాత్రం భారీ స్థాయిలో కుచ్చుటోపీలు పెడుతున్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి తూనికల కొలత శాఖాధికారులు డ్యూటీ చేసే విధంగా చూడాలని ఇప్పుడైనా అధికారులు స్పందించి ఫుట్‌పాత్ వ్యాపారులతో పాటు షాపింగ్ మాల్స్ ఇతర వ్యాపారులు తూకాల్లో, కొలతల్లో ఎలాంటి మోసాలకు, అక్రమాలకు పాల్పడకుండా రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ అక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిదంగా వినియోగదారులకు అండగా నిలవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.



# కాశ్మీర్‌లో ఉగ్రకుట్ర భగ్నం

## - పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసిన సైన్యం



**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్) :** జమ్ముకశ్మీర్‌లో ఒక భారీ ఉగ్రవాద కుట్రను భారత సైన్యం బుధవారం భగ్నం చేసింది. శ్రీనగర్-బారాముల్లా హైవేపై ఉగ్రవాదులు అమర్చిన ఐఈడీని భారీ పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు. ఇండియన్ ఆర్మీకి చెందిన 'చినార్ కార్ప్స్' ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని తెలియజేసింది. 'శ్రీనగర్-బారాముల్లా హైవేపై లావేపురా సమీపంలో ఐఈడీని స్వాధీనం చేసుకోవడం జరిగింది. చినార్ కార్ప్స్, జమ్ముకశ్మీర్ పోలీసులు ఒక పెద్ద ఉగ్రవాద సంఘటన జరగకుండా నిరోధించారు.

ఆ ఐఈడీని లవేపురాలోనే ధ్వంసం చేశారు. కశ్మీర్‌ను ఉగ్రవాద రహితంగా మలిచేందుకు భారత సైతం నిశ్చయించుకుంది, ఆ దిశగా దూసుకెళ్తోంది' అని ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చింది.కొంతకాలం నుంచి ఉగ్రవాదులు భారత సైన్యాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు జరుపుతున్నారు. ఇందులో భాగంగానే.. హైవేలు, రోడ్లపై ఎఇఆలను అమర్చుతున్నట్టు తెలిసింది. మెరుపుదాడులు కూడా ప్రారంభించారు. శీతాకాలం రావడంతో ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. ఇటీవల పూంచ్‌లో ఉగ్రవాదులు భారత సైన్యంపై మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో ముగ్గురు జవాన్లు అమరుల య్యారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో.. ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదుల్ని వేటాడటం మొదలుపెట్టింది. ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే శ్రీనగర్-బారాముల్లా హైవేపై ఉగ్రవాదులు అమర్చిన ఐఈడీ గురించి తెలుసుకోగలిగారు. ఈ ఐఈడీలు భారత సైన్యానికి గ్యాస్ సిలిండర్ల రూపంలో లభ్యమయ్యాయని సమాచారం.

బుధవారం ఉదయం భద్రతా దళాలు పెట్రోలింగ్ చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ సమయంలో శ్రీనగర్-బారాముల్లా హైవేపై లావేపురా వద్ద గ్యాస్ సిలిండర్ అనుమానాస్పద స్థితిలో పడి ఉండటాన్ని చూశారని, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే ట్రాఫిక్ మార్గాన్ని మార్చడం జరిగిందని అన్నారు. అనంతరం బాంబు నిర్వీర్య విభాగానికి సమాచారం అందించగా, వారు ఘటనా స్థలానికి చేరుకున్నారన్నారు.

బాంబు స్క్వాడ్ ఆ ఐఈడీని నిర్వీర్యం చేసి, ఒక పెద్ద ప్రమాదాన్ని నిరోధించిందని అధికారులు వెల్లడించారు. ఐఈడీని నిర్వీర్యం చేసిన అనంతరం పరిస్థితుల్ని సమీక్షించి.. రోడ్డుపై రాకపోకల్ని పునరుద్ధరించడం జరిగిందని అధికారులు చెప్పారు. కాగా.. నవంబర్‌లో కూడా ఇలాంటి భారీ ఉగ్రకుట్రనే భారత సైతం భగ్నం చేసింది. జమ్మూలోని నర్వాల్-సిద్రా హైవేపై టిఫిన్ బాక్స్‌లో అమర్చిన 2 కిలోల బరువున్న టైమర్ ఆధారిత ఐఈడీని జమ్ముకశ్మీర్ పోలీసులు కనుగొన్నారు. సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో పోలీసు పోస్టు సమీపంలోని రోడ్డుపై అనుమానాస్పద వస్తువు పడి ఉండటంపై అధికారులకు సమాచారం అందింది. అప్పుడు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌తో పాటు పోలీసు బృందం వెంటనే ఘటనాస్థలికి చేరుకుని, బాంబును అక్కడి నుంచి తొలగించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588